RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:29 FRIDAY,JUNE 26,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :29 శుక్రవారం, జూన్ 26, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మీ కుటుంబానికే ఇలా జరిగితే?

### బాధితుల పట్ల అమర్యాదగా నడుచుకుంటే ఊరుకోం

- పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల సిబ్బంది తీరుపై సీపీ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం
- క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకునేందుకు డెకాయ్ ఆపరేషన్లు నిర్వహణ
- ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు రహస్య తనిఖీల్లో వెల్లడి
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెన్షన్లు, బదిలీలు తప్పవని కఠిన హెచ్చరిక
- పర్యవేక్షణ లోపించినందుకు కొందరు ఇన్‌స్పెక్టర్లకు ఛార్జి మెమోలు జారీ



2

## కేంద్ర సర్కార్ సంచలన నిర్ణయం..

### వ్యాక్సిన్లు, క్యాన్సర్ మందులపై క్యూఆర్ కోడ్ తప్పనిసరి!



తెలంగాణ పత్రిక ప్రతినిధి: భారతదేశ ఫార్మాస్యూటికల్ సరఫరా, నాణ్యత, భద్రత, సమగ్రతను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం గురువారం (జూన్ 25, 2026) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో నకిలీ, నాసిరకం మందుల చలామణీకి అడ్డుకట్ట వేసేందుకు వీలుగా.. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 'డ్రగ్స్ రూల్స్, 1945'కు కీలక సవరణలను నోటిఫై చేసింది. ఈ సరికొత్త సవరణల ద్వారా 'షెడ్యూల్ H2' పరిధిని మిగతా12లో



## మూడు రాష్ట్రాల రైతులకు కొత్త ఆశ..

- తుంగభద్ర నూతన క్రస్ట్ గేట్ల ప్రారంభం
- చరిత్రలో నిలిచే ఘట్టమన్న రేవంత్
- మూడు రాష్ట్రాల రైతులకు ప్రయోజనమని స్పష్టీకరణ
- జల వివాదాలకు పరిష్కారం కావాలని ఆకాంక్ష
- కృష్ణా-గోదావరి సమస్యల పరిష్కారమవుతాయని ఆశాభావం

### రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారం..

తెలంగాణ పత్రిక: తుంగభద్ర డ్యామ్ క్రస్ట్ గేట్ల పునరుద్ధరణ దక్షిణ భారత జలవనరుల చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలుస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలోని మునీరాబాద్‌లో నూతన క్రస్ట్ గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ ప్రాజెక్టు మూడు రాష్ట్రాల రైతాంగ భవిష్యత్తుకు కొత్త ఆశలు నింపుతోందని పేర్కొన్నారు. మిగతా2లో



## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



- చింతకాని మండలంలో జూన్ 30న రైతు ఆశీర్వాద సభలో రైతు భరోసా నిధుల విడుదల..
- ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ దేశంలో నంబర్ వన్.. లక్ష ఎకరాల విస్తరణ లక్ష్యం
- చింతకాని మండలంలో సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్,
- ఏర్పాట్లను కలెక్టర్, పోలీస్ కమిషనర్ లతో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల..
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2



## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు..

2

### మరోసారి హైకోర్టు నోటీసులు

## ఎస్ఐఆర్ ను సీరియస్‌గా తీసుకోవాలి



తెలంగాణ పత్రిక: ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నేతలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 36 వేలకు పైగా పోలింగ్ బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగు తోందన్నారు. ఇప్పటికే మిగతా2లో

## ప్రధాని మోదీతో అమెజాన్ సీఈవో భేటీ..



### రూ.4 లక్షల కోట్ల పెట్టుబడి..

### యువతకు ఉద్యోగాల పై కీలక చర్చలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: గ్లోబల్ టెక్ దిగ్గజం అమెజాన్ భారతదేశంలో తన వ్యాపార సామ్రాజ్యాన్ని ఊహించని రేంజ్‌లో విస్తరించడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేసింది. 2026 నుంచి 2030 మధ్యకాలంలో ఏకంగా 4.03 లక్షల కోట్ల రూపాయల రికార్డు స్థాయి పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ప్రపంచంలో అతిపెద్ద ఈ కామర్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ స్ట్రీమింగ్ కంపెనీలలో ఒకటైన అమెజాన్ సంస్థ భారత్‌లో భారీ పెట్టుబడులు

## ఉద్యోగులకు భారీ భరోసా..

2

### ఉచిత బీమా, పీఆర్సీపైనా సీఎం హామీ

- రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఉచిత ప్రమాద బీమా
- 14 బ్యాంకులతో తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూలు
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపు
- ప్రమాద బీమా కవరేజీ రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్లు
- విమాన ప్రమాద బీమా రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్లు

పీఆర్సీ హామీని తప్పకుండా అమలు చేస్తామని సీఎం స్పష్టం



## లంచం కేసులో చిక్కిన తహసీల్దార్..

లంచం కేసులో పట్టుబడ్డ షామీర్‌పేట తహసీల్దార్ సుచరితపై మరో కేసు

సోదాల్లో రూ. 5.05 కోట్ల విలువైన ఆస్తులు గుర్తించిన అధికారులు

12

## ముల్కీరూల్స్ తెరపైకి? నాలుగేళ్ల స్థానికత కాదు పదిహేనేండ్లు వుండాలె!



2

- తెలంగాణ ఏర్పడి పన్నేండ్లైయిన తరువాత మళ్లీ స్థానికత అంశం?
- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో స్థానికత సవాళ్ల అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం

## రియల్ ఎస్టేట్‌ను బొంద పెట్టింది రేవంత్ ప్రభుత్వమే

- రూ.కోటి విలువ భూములు ఇప్పుడు రూ.60 లక్షలకు కూడా అమ్ముడవడం లేదని వ్యాఖ్య
- కేసీఆర్ హయాంలో పరిశ్రమలతో భూముల విలువలు పెరిగాయని వెల్లడి



2



2

## రిటైర్మెంట్ తర్వాత సీఎస్‌కు కీలక పదవి..

'ఇన్వెస్ట్ తెలంగాణ' ఎండీగా నియామకం

- తెలంగాణలో 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో కొత్త ఏజెన్సీ ఏర్పాటు

# మూడు రాష్ట్రాల రైతులకు కొత్త ఆశ..

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం గేట్ల పునరుద్ధరణను కేవలం ఇంజినీరింగ్ విజయంగా చూడలేమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని కరవు ప్రభావిత ప్రాంతాలకు ఇది కీలక మైలురాయిగా మారుతుందని చెప్పారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలైన కర్నూలు, అనంతపురంతో పాటు తెలంగాణలోని పాలమూరు ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న నీటి కష్టాలు తనకు బాగా తెలుసన్నారు. రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశాలు సకాలంలో పరిష్కారం కాకపోవడం వల్ల విలువైన జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు, వివాదాలు పక్కనబెట్టి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తుంగభద్ర వేదికగా మూడు రాష్ట్రాల మధ్య జరుగుతున్న చర్చలు సానుకూల దిశగా సాగుతున్నాయని సీఎం తెలిపారు. ఇదే స్ఫూర్తితో కృష్ణా, గోదావరి నదీ జలాల పంపకాల సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన కీలక అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి చట్టబద్ధంగా రావాల్సిన 10 టీఎంసీల నీరు ఇప్పటికీ రాష్ట్రానికి పూర్తిగా అందడం లేదని పేర్కొన్నారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) పరిధిలోని తెలంగాణ రైతులకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో పొరుగు రాష్ట్రాలు సహకార భావంతో వ్యవహరించాలని కోరిన సీఎం, పరస్పర అవగాహనతో ముందుకు సాగితేనే మూడు రాష్ట్రాల రైతాంగానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు.

## మీ కుటుంబానికే ఇలా జరిగితే?.. బాధితుల పట్ల అమర్యాదగా నడుచుకుంటే ఊరుకోం

హైదరాబాద్ పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల కొందరు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రజలతో అమర్యాదగా, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఇటీవల నిర్వహించిన ఉన్నత స్థాయి నేర సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "కష్టాల్లో ఉండి, మానసిక వేదనతో ఆసరా కోసం పోలీస్ స్టేషన్ గడప తొక్కే ప్రజలతో వ్యవహరించాల్సిన పద్ధతి ఇదేనా?" అంటూ అధికారులను సజ్జనార్ నిలదీశారు. కొన్ని స్టేషన్లలో రిసెప్షనిస్టులు, పరిపాలనా బాధ్యతలు చూసే అడ్మిన్ ఎస్సైల ప్రవర్తన సరిగా లేదని, సమయపాలన కూడా పాటించడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పర్యవేక్షణ లోపించినందుకు కొందరు ఇన్‌స్పెక్టర్లకు ఇప్పటికే ఛార్జిమెమోలు జారీ చేసినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు సీపీ సజ్జనార్ ఒక వినూత్న వ్యూహాన్ని అమలు చేశారు. అక్కడ సిబ్బంది స్పందించిన తీరు, వారికి ఎదురైన అనుభవాలపై నివేదిక తెప్పించుకున్నారు. ఈ రహస్య ఆపరేషన్‌లో దాదాపు 12 పోలీస్ స్టేషన్లలో సిబ్బంది తీరు దారుణంగా ఉన్నట్లు వెల్లడైంది. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వారితో రిసెప్షనిస్టులు, ఏఎస్సైలు కఠినంగా మాట్లాడటం, అది తమ పరిధిలోకి రాదంటూ పక్క స్టేషన్లకు నెట్టేయడం, సూటిపోటి మాటలతో వేధించడం వంటివి ఈ తనిఖీల్లో బయటపడ్డాయి. అంతేకాకుండా, ఫిర్యాదును వెంటనే స్వీకరించకుండా 'రేపు రా.. మాపు రా..' అంటూ బాధితులను రోజుల తరబడి తిప్పించుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సజ్జనార్ భావోద్వేగంగా మాట్లాడారు.

# ప్రధాని మోదీతో అమెజాన్ సీఈవో భేటీ..

ప్రపంచంలో అతిపెద్ద ఈ కామర్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ స్ట్రీమింగ్ కంపెనీలలో ఒకటైన అమెజాన్ సంస్థ భారత్‌లో భారీ పెట్టుబడులు పెట్టనుంది. 2026-2030 మధ్యకాలంలో భారత్‌లో సుమారు 4.03 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు అమెజాన్ సంస్థ ప్రకటించింది. ఇందులో ఏఐ, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరణ కోసంసుమారు 1.1 లక్షల కోట్లు వెచ్చించనుంది. 3.8 మిలియన్ ఉద్యోగాలు సృష్టించడం, 15 మిలియన్ చిన్న వ్యాపారాలకు ఉపయోగకరంగా, 4 మిలియన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులుకు ఏఐ ప్రయోజనాలు అందించడం వంటి లక్ష్యాలతో అమెజాన్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని భారత్‌లో విస్తరించనుంది. భారత్‌లో అమెజాన్ సంస్థ భారీ పెట్టుబడుల నేపథ్యంలో అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ ప్రధాని మోదీతో భేటి అయ్యారు. ఈ భేటీలో డిజిటల్ ఎకానమీ, స్టార్టప్‌లు, ఎగుమతులు, చిన్న వ్యాపారాల డిజిటైజేషన్ వంటి అంశాలపై చర్చించారు. ప్రధాని మోదీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపిన జాస్సీ వికసిత్ భారత్ -ఆత్మనిర్భర్ భారత్ దృష్టిని ప్రశంసించారు. భారత్ అమెజాన్‌కు అతి ముఖ్యమైన మార్కెట్‌లలో ఒకటిగా ఉందని చెప్పారు. ఇక ప్రధాని మోదీ కూడా జాస్సీతో సమావేశం అద్భుతంగా జరిగిందనీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భారతదేశంలో అమెజాన్ రికార్డు స్థాయి 48 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడాన్ని మోదీ స్వాగతించారు. ఇది మన యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని.. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనంగా తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం...

రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురం ప్రధాన రహదారి వద్ద ఈనెల 30న నిర్వహించే ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రైతాంగానికి ప్రత్యక్షంగా ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమాల్లో రైతు భరోసా అత్యంత ప్రధానమైనదని పేర్కొన్నారు. జూన్ 26న రైతు భరోసా నిధుల విడుదల చేయాలని తొలుత నిర్ణయించినప్పటికీ, రైతాంగం ఆకాంక్షల మేరకు జూన్ 30న నిర్వహించే "రైతు ఆశీర్వాద సభ"లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతుల అభ్యర్థన మేరకే ఈ సభకు "రైతు ఆశీర్వాద సభ"గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో రైతుల ఖాతాల్లో దాదాపు రూ.1 లక్ష కోట్లకు పైగా వివిధ పథకాల కింద జమ చేసినట్లు అన్నారు. ఖమ్మం జిల్లా రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధికి వెన్నుముక లాంటిదని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 2 కోట్ల 30 లక్షల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తి నమోదైందని చెప్పారు. రైతు కష్టానికి ప్రభుత్వం అండగా నిలుస్తూ అన్ని పంటలను కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రకారం కొనుగోలు చేస్తోందని, ఇందుకు రూ.10 వేల కోట్లకు పైగా భారం పడుతున్నప్పటికీ రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం వెనుకాడటం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొక్కజొన్న రైతులకు రావలసిన చెల్లింపులు త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు సబ్సిడీలు అందిస్తున్నామని, రాబోయే కాలంలో మరో లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రైతుకు మించిన శాస్త్రవేత్త మరొకరు లేరని పేర్కొన్న మంత్రి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులపై ముందస్తు సమాచారం పొందేందుకు ప్రభుత్వం అందుబాటులో ఉంచిన యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

# రియల్ ఎస్టేట్‌ను బొంద పెట్టింది రేవంత్ ప్రభుత్వమే

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల ముందు రియల్ ఎస్టేట్‌పై గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత అదే రంగాన్ని పూర్తిగా దెబ్బతీశారని విమర్శించారు. చేవెళ్ల నియోజకవర్గంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు రూ.కోటి పలికిన ఎకరం భూమి ప్రస్తుతం రూ.50-60 లక్షలకు కూడా కొనుగోలుదారులు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. రియల్ ఎస్టేట్‌పై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. షాబాద్ పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి మైక్రోసాఫ్ట్, అమెజాన్, వెల్స్‌పన్ వంటి అంతర్జాతీయ సంస్థలను తీసుకొచ్చామని చెప్పారు. పరిశ్రమల విస్తరణతో ఒకప్పుడు రూ.30 లక్షలు ఉన్న ఎకరం భూమి విలువ రూ.3 కోట్లకు చేరిందన్నారు. రైతు బంధు, దళిత బంధు, ఇందిరమ్మ ఇళ్లు, అసైన్డ్ భూముల పట్టాల అంశాల్లో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. గత ప్రభుత్వ అప్పులపై విమర్శలు చేసే కాంగ్రెస్ నేతలు తమ పాలనలో చేసిన అప్పుల లెక్కలు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసమే ఖర్చయ్యాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# రిటైర్మెంట్ తర్వాత సీఎస్‌కు కీలక పదవి..

రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను భారీ స్థాయిలో ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ఒక ప్రత్యేక పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా (ఎండీ) నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నూతన ఏజెన్సీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. పెట్టుబడిదారులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం, వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేయడం, సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేయడం వంటివి ఈ ఏజెన్సీ ప్రధాన విధులుగా ఉండనున్నాయి. ముఖ్యంగా ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇందులో ఒక 'ఇన్వెస్ట్ సెల్'ను కూడా ఏర్పాటు చేయనున్నారు. గత మే నెలలో ఐటీ, పరిశ్రమల శాఖలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. పెట్టుబడుల ఆకర్షణలో దూకుడుగా వ్యవహరించేందుకు తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ ఏజెన్సీకి ఒక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో పాటు, కీలక రంగాలకు వేర్వేరుగా డైరెక్టర్లను నియమించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన కె. రామకృష్ణారావు జూన్ 30న పదవీ విరమణ చేయనున్నారు. ఆర్థిక, పరిపాలనా రంగాల్లో ఆయనకు ఉన్న అపార అనుభవాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే ఆయనకు ఎండీ బాధ్యతలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారుగా నియమించే అంశంపై కూడా కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం.

## ఎస్ఐఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలి

నెల రోజుల పాటు జరిగే ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో బీఎల్‌వోలు మూడు సార్లు ఇంటికి వచ్చే ప్రయత్నం చేస్తారన్నారు. తెలంగాణలో ఇప్పటికే 1 కోటి 2 లక్షల ఓట్లను అన్‌మ్యాప్ చేశారని.. అంటే దాదాపు 33 శాతం ఓట్లు అన్‌మ్యాప్ అయ్యాయని తెలిపారు. బీఎల్‌వోలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లు కూడా తొలగిపోయే అవకాశం ఉందన్నారు. 2002 ఓటర్ లిస్ట్, 2025 ఓటర్ లిస్ట్, అన్‌మ్యాప్ ఓటర్ లిస్ట్‌ను దగ్గర పెట్టుకుని పరిశీలించాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను కాంగ్రెస్ క్యాడర్ అధిగమించాలని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నేతలు అంతా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పరిశీలించాలన్నారు. రెండు చోట్ల ఓటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నెల రోజుల పాటు బీఎల్‌వోలు బూత్‌ను విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ప్రతి పది బూత్‌లకు ఒక సూపర్‌వైజర్‌ను, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక సూపర్‌వైజర్‌ను పెడుతున్నామన్నారు. బీఎల్‌వోలతో నాయకులు నిరంతరం టచ్‌లో ఉండి.. జరిగే విధానాన్ని పరిశీలించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు.. మరోసారి హైకోర్టు నోటీసులు

అలాగే పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలతో పాటు స్పీకర్ కూడా తమ కౌంటర్ దాఖలు చేయాలని మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇంతకుముందు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో కేసు విచారణను వాయిదా వేస్తూ తదుపరి విచారణను జూలై 22కు నిర్ణయించింది.

## ముల్కీరూల్స్ తెరపైకి? నాలుగేళ్ల స్థానికత కాదు పదిహేనేండ్లు వుండాలె!

దీనికి ఆజ్యం పోసింది టీఆరెస్ పార్టీ. ఆ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఇవాళ హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో స్థానికత- సవాళ్లు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఏర్పడి పన్నేండ్లైయిన తరువాత మళ్లీ స్థానికత అంశం తెరపైకి? తెలంగాణ ఏర్పడి పన్నేండ్లైయిన తరువాత మళ్లీ స్థానికత అంశం తెరపైకి రావడంతో ఇప్పుడు చర్చ దీనిపైకి మళ్లింది. వాస్తవానికి దీన్ని తెలంగాణకు చెందిన ఏ పార్టీ పట్టించుకోలేదు. తెలంగాణ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాలన్న రాష్ట్ర స్థానికత అంశంపై మళ్లీ కుట్రలు మొదలయ్యాయని కవిత మండిపడుతున్నారు. తెలంగాణలో ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఇక్కడ చదివిన వారినే రాష్ట్ర స్థానికులుగా గుర్తించాల్సి ఉందన్నారు. దానికి విరుద్ధంగా ఇక్కడ ప్రొఫెషనల్ కోర్సులు చదివిన వారిని కూడా స్థానికులుగా పరిగణించాలన్న హైకోర్టు తీర్పు తెలంగాణ బిడ్డలను కలచి వేసిందన్నారు. రాష్ట్రస్థానికతఅంశంపై మళ్లీకుట్రలుమొదలు. కల్వకుంట్లకవిత హైకోర్టు తీర్పుపై లీగల్ ఫైట్ చేయబోతున్నామని చెప్పారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న రోజుల్లో హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా పేర్కొంటూ కోర్టు తీర్పు వెలువరిస్తే యావత్ రాష్ట్రం భగ్గుమందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన సమయం లోనూ హైదరాబాద్ ను కామన్ క్యాపిటల్ చేయాలనే డిమాండ్ ను తెరపైకి తీసుకువచ్చినప్పుడు కూడా బరిగీసి కొట్లాడి ఆ ప్రయత్నాలను విరమింపజేశామని చెప్పారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో స్థానికత అంశంపై కొట్లాడాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారామె. తెలంగాణ సాధించుకున్న తర్వాత మనం ఒకటి నుంచి 7 వ తరగతి వరకు ఇక్కడ చదివిన వాళ్లకే స్థానికత వర్తిస్తుందని పెట్టుకున్నామని చెప్పారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఎక్కడ చదివినా సరే తెలంగాణలో ప్రొఫెషనల్ కోర్సులలో చేరవచ్చని,ఆ డిగ్రీలతో రాష్ట్రంలో ఉద్యోగాలు దక్కించుకోవచ్చని కోర్టు తీర్పు ఇవ్వడాన్ని ప్రస్తావించారు. దీనిపై లీగల్ గా తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రక్షణ సేన అంటేనే తెలంగాణను రక్షించేందుకు పుట్టిన పార్టీ అని అన్నారు. స్థానికత, తెలంగాణ ప్రజల హక్కుల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఇప్పుడిది కొత్త రాజకీయ వివాదానికి ఆజ్యం పోసింది. దీనిపై ఇంకా బీఆరెస్ స్పందించలేదు. కాంగ్రెస్ పార్టీ వైఖరి మొత్తంగా తెలంగాణకు వ్యతిరేకంగా ఉందని, ఇక్కడి ఆకాంక్షలకు పాతరేసే విధంగాఉన్నాయనే కవిత విమర్శలుకూడా చర్చనీయాంశమవుతున్నాయి. ఆమె ఈ సర్కార్ హయాం లో జరిగిన 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ ప్రక్రియపైనా తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. ఇందులో దాదాపుగా 200 మంది వరకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అభ్యర్థులు ఉద్యోగాలు పొందారన్నారు. వీరిపై తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రివ్యూ చేస్తామని, జ్యూడిషియల్ కమిటీ వేస్తామని ప్రకటించడం తీవ్ర చర్చకు దారి తీసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై వెంటనే ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కవిత డిమాండ్ చేశారు. లేదంటే తమ పార్టీ నుంచి తామే రివ్యూ పిటిషన్ వేస్తామని ప్రకటించడం పరిస్థితి తీవ్రతను తెలియజేసింది. ముల్కీ రూల్స్ మాదిరిగా పదిహేనేండ్ల స్థానికత ఉంటేనే ఇక్కడి నిరుద్యోగులకు న్యాయం జరుగుందనే వాదనను కవిత మళ్లీ తెరపైకి తీసుకొచ్చారు.

## ఉద్యోగులకు భారీ భరోసా..

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఇతర తాత్కాలిక ఉద్యోగులకు కూడా ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు 14 బ్యాంకులతో ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సీఎం స్వయంగా ఒప్పందాలపై సంతకాలు చేసి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ప్రభుత్వం కోసం కష్టపడే ఉద్యోగుల భద్రతను కాపాడటం తమ బాధ్యత అని చెప్పారు. ఉద్యోగులు అడగక ముందే ప్రభుత్వం ముందడుగు వేసి ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా బీమా ప్రయోజనాలు కొనసాగించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ప్రమాద బీమా కింద ఉద్యోగులకు రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్ల వరకు కవరేజీ లభిస్తుందని తెలిపారు. విమాన ప్రమాదాల సందర్భంలో బ్యాంకులు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు బీమా రక్షణ అందిస్తాయని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఉద్యోగులందరికీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ స్పష్టం చేశారు. పీఆర్సీ విషయంలో ఇచ్చిన హామీని కూడా తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. ఉద్యోగుల నమ్మకమే ప్రభుత్వానికి బలమని, ప్రభుత్వాలు మారినా ఉద్యోగ వ్యవస్థ శాశ్వతమని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్క విద్యార్థి యాంటీ డ్రగ్స్ వారియర్ గా పనిచేయాలి

-తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి జిల్లా ఎస్పీఅశోక్ కుమార్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 25

యువత సమాజం నుంచి మంచి విలువలను మాత్రమే నేర్చుకోవాలని,చెడు వ్యసనాలు మరియు మాదకద్రవ్యాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గురువారం జగిత్యాల పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డ్రగ్స్ వ్యక్తిగత ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబ వ్యవస్థను, సామాజిక విలువలను మరియు దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని అన్నారు. యువత జీవితంలో విజయాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ అనే మూడు సూత్రాలను పాటించాలని సూచించారు. కొంతమంది యువకులు ఆసక్తి, స్నేహితుల ఒత్తిడి లేదా తప్పుడు ప్రచారాలకు ఆకర్షితులై డ్రగ్స్ వైపు మొగ్గు చూపుతున్నారని, అలాంటి నిర్ణయాలు జీవితాన్ని చీకటిలోకి నెట్టివేస్తాయని హెచ్చరించారు. డ్రగ్స్‌లో మొదటి అడుగు సరదాగా ప్రారంభమవుతుంది. చివరి అడుగు జీవితాన్ని నాశనం చేస్తుంది అని పేర్కొన్నారు.డ్రగ్స్ వ్యాపారులు యువతనే లక్ష్యంగా చేసుకుని ఒక్కసారి ప్రయత్నించు



ఏం కాదు లేదా ఇది ఫ్యాషన్ అంటూ మోసం చేస్తున్నారని, అలాంటి వ్యక్తులు మరియు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ ఆఫర్ చేసినా, వారు ఎంత సన్నిహితులైనా ధైర్యంగా నో చెప్పాలని, ఆ ఒక్క నిర్ణయం జీవితాన్ని పెద్ద ప్రమాదం నుంచి కాపాడుతుందని తెలిపారు.జిల్లా పోలీసు శాఖ మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించిందని, డ్రగ్స్ విక్రయాలు, రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి "డ్రగ్స్‌కు నో చెప్పండి జీవితానికి ఎస్ చెప్పండి" అనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. డ్రగ్స్ నివారణలో యువత పాత్రపై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,ఇన్‌స్పెక్టర్ లు శ్రీనివాస్, కరుణాకర్, ఎస్.ఐ లు మల్లేశం, కుమారస్వామి, సదకర్, సుప్రియా ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటిన హరీష్ రావు

- మంచానికే పరిమితమైన యువకునికి ఆర్థిక సహాయం
- తండ్రి కూలీ పని... తల్లి బీడీలు చేస్తు జీవనం సాగిస్తున్న కుటుంబానికి పెద్దన్న అయిన హరీష్ రావు...
- ప్రమాదవశాత్తు కాలు విరిగిన యువకునికి రూ.5 లక్షల తో కృత్రిమ కాలు అందించి, కుటుంబానికి ఆర్థిక భరోసానిచ్చిన హరీష్ రావు..
- పెద్దకోడూరు గ్రామానికి చెందిన యువకుడు రంజిత్ కు కృత్రిమ కాలు ఇచ్చి మరో సారి మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు...

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 25 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్ద కోడూరు గ్రామానికి చెందిన వరుకొలు మల్లేశం - సాలవ్వ దంపతుల కుమారుడు 20 ఏళ్ల యువకుడు రంజిత్ కు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి కాలు విరిగింది. చేతికి వచ్చిన కొడుకు మంచానికే పరిమితం అయ్యాడని తల్లి తండ్రులు, నేను ఇక నా ఫ్రెండ్స్ తో కలసి పోలేను. నేను పై చదువులు చదువుకోలేను నా కాలు అడ్డంకి అనే ఆవేదనలో రంజిత్ బాధపడుతు... తల్లి తండ్రుల ఆసరా అవుతాడు అనుకునే సమయంలో కాలు విరిగింది. కృత్రిమ కాలు తప్పితే ఎలాంటి దారి లేదు అని కృత్రిమ కాలు పెట్టుకుందాం అనే అలోచన సిద్దిపేటలో తెల్సిన డాక్టర్ ని కన్సల్ట్ అయ్యారు. అక్కడ రూ.8లక్షలు అవుతాయి అని వారు చెప్పడంతో అన్ని డబ్బులు మా వద్ద లేవు." తండ్రి కూలీ పని, తల్లి బీడీలు చేస్తు జీవనం సాగిస్తున్నారు. అంత ఆర్థిక స్థోమత అంత లేదు అని ఆందోళన చెందారు." ఆ సమయంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని కలవాలి, మాకు సహాయం కావాలి అని స్థానిక సర్పంచ్ సామల సునీత మధుని కలసి హరీష్ రావు దగ్గరికి వెళ్ళారు. జరిగిన



ప్రమాదం గురించి చెపుతు కృత్రిమ కాలు తప్ప వేరే దారి లేదు అని హరీష్ రావు గారికి వివరించారు. కానీ అంత డబ్బులు మా వద్ద లేవని ఆర్థిక భారం అవుతుందని చెప్పడంతో దయార్ద్ర హృదయుడైన హరీష్ రావు స్పందించి. నేను ఉన్న మీకు ఆందోళన చెందకండి, నేను అండగా ఉంటానని. ఎన్ని డబ్బులు కానీ కృత్రిమ కాలు ఇప్పించే బాధ్యత నాదే అని హామీ ఇచ్చి అ యువకునికి భరోసా కలిపించాడు. వారి కుటుంబానికి ధైర్యాన్ని నింపారు.

- మాట ఇచ్చాడు.. ఇచ్చిన మాటకు కృత్రిమ కాలు ను అందజేశారు...
- రూ.5 లక్షల రూపాయల తో యుకునికి కృత్రిమ కాలు ఇప్పించిన హరీష్ రావు..

"హరీష్ రావు దగ్గరికి పొతే సహాయం అందుతుంది.. నేను నా కాళ్ళ మీద నిలబడ్త అనే యువకుని నమ్మకం..మా కొడుకు మళ్ళీ కొత్త జీవితంలో ప్రారంభీస్తాడు అనే తల్లి తండ్రుల విశ్వాసం హరీష్ రావు నిలబెట్టాడు.. మా ఆర్థిక పరిస్థితి బాగా లేదు.. చేతికి అందిన కొడుకు మంచానికే పరిమితం అయ్యాడు అని వారి ఆవేదన తో చలించిన హరీష్ రావు గారు ఇచ్చిన మాట ప్రకారం 15 రోజుల్లోనే కృత్రిమ కాలు ను తెప్పించాడు.. దాదాపు రూ. 5 లక్షల రూపాయల విలువ గ కృత్రిమ కాలుని సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో పిలిపించుకొని వారికి దగ్గర కాలుని అందజేసి మరో సారి గొప్ప ద్రాతృత్వాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు..

- కొత్త జీవితం ఇచ్చిన హరీష్ రావు..

మా నాన్న కూలీ పని చేస్తాడు.. మా అమ్మ బీడీలు చేస్తూ నన్ను చదవిస్తారు.. అలాంటి నాకు ఇలా అయింది నేను మంచానికే.. ఇంటికే పరిమితం అవుతానా అనే ఆందోళన.. బాధ నాలో ఉండే అలాంటి ఆందోళన నుండి నాకు హరీష్ అన్న కొత్త జీవితాన్ని ఇచ్చాడు, హరీష్ అన్నకు జీవితం అంత రుణపడి ఉంటానని యువకుడు రంజిత్ తన మాటల్లో చెప్పాడు. హరీష్ రావుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తల్లి తండ్రులు ధన్యవాదములు తెలిపారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూన్ 25

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారం జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్‌ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్‌ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.ప్రత్యేక ఓటరు



జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ హకీమ్,సంబంధిత సిబ్బంది, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూర్ జూన్ 25, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, వార్డు సభ్యుడు ఎలుకటి బాలరాజు తండ్రి ఆగయ్య ఇటీవల మృతిచెందడంతో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు, రాజేశ్వరరావు, కుమార స్వామి, కేశవరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమైక్యతకు,త్యాగానికి ప్రతీక పీర్ల పండగ

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య



కామారెడ్డి ,జూన్ 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మొహర్రం ముస్లింలకు అ త్యంత ప్రాముఖ్యత కలిగి న పవిత్రమైన పండుగలు ఒకటి ఇది ఇస్లామిక్ క్యా లెండర్ మొదటినెలఅయి న మొహర్రం లో జరుపు కుంటారు. ఈ పండుగ ఆ నందము గా కాకుండా వి షాదం మరియు త్యాగాని కి చిహ్నంగాభావించబడు తుంది. మొహర్రంపండుగ ముఖ్యంగాకర్బలాయుద్ధాన్ని స్మరించుకోవడానికి జ రుపుతారు. మనవడుహ జరత్ ఇమామ్ హుస్సే న్ తన కుటుంబ సభ్యులతో కలిసిన్యాయంకోసంప్రాణ త్యాగం చేశారు. ఆయన చేసిన త్యాగం ధర్మం కో సం పోరాడే ధైర్యం ప్రపం చానికిఆదర్శంగానిలిచింది. మొహర్రం సందర్భం గా ముస్లింలు ఉపవాసం ఉండడం, ప్రార్థన చేయ డందానం చేయడం వంటి ఆచారాలను పాటిస్తారు. అశురా అనే పదవరోజు చాలా ముఖ్యమైనది. ఈ రోజు త్యాగాన్నిగుర్తుచేసు కుంటూ ప్రజలుశోకాన్నివ్య క్తపరుస్తారు. కొందరుతాజీ యా ఊరేగింపు నిర్వహి స్తూఆయన గౌరవం తెలు పుతారు. మొహరం మన కు న్యాయం నిజాయితీ ధైర్యం అంటే విలువలను గుర్తు చేస్తుంది కష్టాలు వచ్చినా సత్యం కోసంనిల బడాలి అనే సందేశాన్ని ఈపండుగ ఇస్తుంది.మత బేధాలులేకుండాప్రతిఒక్క రిపండుగలోనిత్యాగస్ఫూ ర్తిని అర్థం చేసుకోవడం అవసరం మొహరం పం డుగ మనిషికి ధర్మబద్ధ మైన జీవితం గడపాలని ఒక గొప్ప సందేశాన్ని ఇ స్తుంది.తెలంగాణలో మొ హర్రం పండుగ లో మత భేదాలను మరచి హిందు వులు పీర్లకు మొక్కులు కట్టాడం, కుడుకలు సమ ర్పించడం, చివరిరోజు అసాయి దూలఆడటం, పీర్లనుమొయడం ,కొన్ని గ్రామల్లో జాతరలు నిర్వ హిస్తారు. సమైక్యతకు ఒక చిహ్నం మరియు త్యాగాని కిప్రతీకమోహర్రం. సంతానం కోసం తో పీర్ల ను మొస్తే భూత ప్రేతపీషశాలు తొలిగిపోతాయని గ్రామీణుల నమ్మకం.

# పాస్ పుస్తకాలు ఉన్నప్రతి రైతుకు యూరియా ఇవ్వాలి

-సిపిఐ నాయకులు డిమాండ్



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 25.

కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ పాఠశాలలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్.రాములు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యూరియా యాప్ ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.గతంలో ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూములకు యూరియా అవసరమై రైతులు యూరియా కోసం బుక్ చేస్తే వారికి యాప్ లో భూమి చూపించడం లేదని,ఇంకా కొంత మంది రైతులకు నెట్ వర్క్ పనిచేయకపోవడంతో యూరియా బుక్ అవడం లేదని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ఈ తరుణంలో యూరియా లేకపోతే ఇతర మందులను కలిపి పొలంలో చల్లడం ఇబ్బంది అవుతుందన్నారు. వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా యాప్ ను తొలగించి పట్టా ఉన్నటువంటి ప్రతి రైతుకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాలను నిలిపివేసే కుట్రలో భాగంగానే నేటి నుండి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఎస్ఐఆర్ లో ప్రతి ఓటరు తమ కుటుంబ వివరాలతో బిఎల్ఓ లకు సహకరించి ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసుకోవాలని లేనిచో సంక్షేమ పథకాలు నిలిపివేసే అవకాశముందని ప్రజలకు, ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఏ.విటల్ గౌడ్, సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, పోతంగల్ మండల కార్యదర్శి కొట్టే ప్రసాద్ నాయకులు, పి.సాయిలు, హనుమాన్లు, శివ,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

కామారెడ్డి ,జూన్25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంలోనీ మాందాపూర్ గ్రామానికి చెందిన తాటిచెట్టు బాలకిషన్ ఈ మధ్యనే ప్రమాదవశాత్తు మరణించగా బాధిత కుటుంబం మేము ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని తెలుపగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ 50 కిలోల బియ్యం బాధిత కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వడ్ల తిరుపతి, సంఘం ప్రతినిధులు కమ్మరి గంగారాములు,వడ్ల శంకరయ్య, వడ్ల సురేష్ ,వడ్ల రమేష్, కమ్మరి శ్రీనివాస్, వడ్ల బాలచందర్, వడ్ల హరిప్రసాద్,వడ్ల ప్రేమ్ చారి, వడ్ల రాజశేఖర్,వడ్ల మనోజ్,వడ్ల లింగం,సలీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందిస్తాం
## కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్



మేడ్చల్, జూన్ 25 తెలంగాణ పత్రిక :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కానుక' చీరల పంపిణీ కార్యక్రమం గుండ్లపోచంపల్లిలో వైభవంగా జరిగింది. గుండ్లపోచంపల్లి 299 డివిజన్ పరిధిలోని డ్వాక్రా భవన్ ఆవరణలో బుధవారం స్థానిక మహిళలకు చీరలను పంపిణీ చేశారు. గుండ్లపోచంపల్లి 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా సాయిపేట శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరలను అందిస్తామని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన పేర్కొన్నారు. తమకు చీరలు అందడం పట్ల స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 299 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంద భానుచందర్, కావాలి భాస్కర్, ఉదయ్ గౌడ్, సంపత్ గౌడ్, సాయిపేట మల్లేష్, షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

మేడిపల్లి మండలం (తెలంగాణ పత్రిక) జూన్ 25



మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకమై వారికి పాఠాలు బోధించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని తెలుసుకుంటూ విద్యా ప్రమాణాల పై ఆరా తీశారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ లేదీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం చేశారు, పరిశుభ్రత, పాఠశాల నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినుల కోసం అదనపు డార్మెటరీ అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే డార్మెటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్‌కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, తహసీల్దార్, పాఠశాల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే విజయానికి చేరువ : మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి.



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి , జూన్ 25.

యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్ వంటి సామాజిక దురాచారాలకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి సూచించారు. గురువారం శ్రీవిద్య జూనియర్ కళాశాలలో డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో "అంటీ-డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైనదని, ఈ సమయంలో చెడు అలవాట్లకు బానిసైతే లక్ష్యాలను చేరుకోవడం కష్టమవుతుందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజం, దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా లేదా వినియోగంపై ఏవైనా అనుమానాలు, సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్, శ్రీవిద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా , అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ






-"డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" "మీ కలలను సాకారం చేసుకోండి"

-విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ సంతోష్

ఆత్మకూరు, జూన్ 25: (తెలంగాణ పత్రిక):

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు సిఐ సంతోష్ ఆధ్వర్యంలో గురువారం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు, యువతలో చైతన్యం కల్పించేందుకు మండల కేంద్రంలో , విద్యార్థులు, పోలీసు సిబ్బంది కలిసి ప్లకార్డులు, బ్యానర్లు, నినాదాలతో ఆత్మకూరు ప్రధాన వీధుల గుండా అవగాహన మానవహారం, ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి -163పై "సే నో టు డ్రగ్స్" సందేశంతో మానవహారం చేపట్టి మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనమని అన్నారు. మత్తు పదార్థాల బారిన పడితే ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం దెబ్బతింటాయని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూల అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని, సమాజంలో ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే మాదకద్రవ్యాల రహిత సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సీఐ సంతోష్ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక యువత పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు-జీవితం నాశనం చేసుకోవద్దు





-పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్...

పాపన్నపేట, జూన్ 25:(తెలంగాణ పత్రిక)

యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం పాపన్నపేటలో మత్తుపదార్థాల నిర్మూలనపై జూనియర్ కళాశాల విద్యార్థులతో కళాశాల నుండి గ్రామంలోని ప్రధాన రోడ్డు వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మెదక్ బొడ్మట్ పల్లి ప్రధాన రోడ్డుపై చౌరస్తా వద్ద డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. విద్యార్థులు మంచి అలవాట్లతో జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. యువత, విద్యార్థులు చెడు వ్యవసనాల వైపు వెళ్లొద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలను గమనించాలన్నారు. ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, తదితర మత్తు పదార్థాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, అధ్యాపకులు శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి





-"మీ ఓటు.. మీ హక్కు" -- సవరణ ప్రక్రియలో భాగస్వాములు కండి

-ఓటు హక్కు కోల్పోకండి.. ఇప్పుడే వివరాలు సరిచేసుకోండి!

-ఓటరుగా మీ పేరు ఉందో లేదో చెక్ చేసుకున్నారా?

-అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

- మండల కేంద్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం

-వెల్దుర్తి తహసిల్దార్ విజయలక్ష్మి పిలుపు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 25 (తెలంగాణ పత్రిక):

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెల్దుర్తి మండల తహసీల్దార్ విజయలక్ష్మి సూచించారు. గురువారం మండల కేంద్రంలో బూత్ స్థాయి అధికారులతో (బీఎల్‌వోలు) కలిసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రారంభించి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, అలాగే పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులు అవసరమైతే సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితా పరిశుద్ధతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ బి ఎల్ ఓ లు మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు

# కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల నిరసన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలలో పనిచేస్తున్న సానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఆసుపత్రి ఎదుట ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. సిరిసిల్ల, వేములవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం రూ.26 వేల కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు నేరుగా ప్రభుత్వం జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న సానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే జూన్ 30న చలో హైదరాబాద్ ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమం చేపడతామని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు.

# చంద్రుగొండలో మల్లెల వారి వివాహ వేడుక వైభవంగా




-వెంకట దుర్గ (నాని) -- అపర్ణల వివాహానికి
తరలివచ్చిన ప్రముఖులు, అభిమానులు

చంద్రుగొండ, జూన్ 25:(తెలంగాణ పత్రిక)

చంద్రుగొండ మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో మల్లెల నరసింహారావు--సామ్రాజ్యం దంపతుల పెద్ద కుమారుడు వెంకట దుర్గ (నాని), అపర్ణల వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ శుభకార్యానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు పాల్గొని వెంకట దుర్గ--అపర్ణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు ఐదు వేల మందికి పైగా ప్రజలు, అభిమానులు హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు కింది స్థాయి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొని, స్వశక్తితో ఎదిగి ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన సేవా కార్యక్రమాలు, ప్రజలతో మమేకమయ్యే తీరు వల్ల జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. మల్లెల నరసింహారావు--సామ్రాజ్యం దంపతుల కుమారుడి వివాహానికి అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి ఆశీర్వదించడం వారి కుటుంబానికి ఉన్న ఆదరణకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా బొడ్డురాయి వార్షిక కోలుపు ఉత్సవాలు




మంగపేట, జూన్ 25:(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం, చెరుపల్లి కొత్తపేట గ్రామంలో బొడ్డురాయి మరియు గ్రామ దేవతల వార్షిక కోలుపు మహోత్సవాలు నేడు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి. విగ్రహ ప్రతిష్టాపన జరిగి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా, గ్రామ పెద్దలు మరియు ప్రజలు కలిసి ఈ 1వ వార్షికోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.మొదటి రోజైన గురువారం ఉదయం నుండే గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా పచ్చని తోరణాలు కట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలు భక్తులతో సందడిగా మారాయి. ఈ వేడుకలు జూన్ 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు కొనసాగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

-ముఖ్యమైన కార్యక్రమాలు:

జూన్ 26 (శుక్రవారం) ఉదయం8:00 గంటలకు పంచామృతాభిషేకాలు, అనంతరం ఇంటింటి నుండి బిందెలతో నీళ్లు పోయడం జరుగుతుంది. సాయంత్రం 7:00 గంటలకు గ్రామదేవతా పూజా కార్యక్రమాలు, అగ్ని ప్రతిష్టాపన, పూర్ణాహుతి నిర్వహిస్తారు. రాత్రి 8:00 గంటలకు గుమ్మడికాయ పూజలు, అర్ధరాత్రి 12:00 గంటలకు బలిపూజలు ఉంటాయి.జూన్ 27 (శనివారం) ఉదయం 6:00 గంటల వరకు కోలుపు కార్యక్రమం పూర్తి చేస్తారు. ఈ నేపథ్యంలో ప్రజలెవరూ గ్రామం దాటి వెళ్లకూడదని నిర్వాహకులు సూచించారు. ఉదయం 10:00 గంటల నుండి భక్తులు బోనాలు సమర్పించుకుంటారు.

# డ్రమ్ సీడర్‌తో వరి విత్తనం - రైతులకు ఖర్చు తగ్గింపు, అధిక దిగుబడి




-నారు అవసరం లేకుండానే వరి సాగు
- ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు కూలీ ఖర్చు ఆదా
-మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ వెల్లడి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 25 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని రైతు తోట నరసింహులు పొలంలో ఐదు ఎకరాల్లో డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తనం వేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ రైతులకు డ్రమ్ సీడర్ పద్ధతి ప్రయోజనాలను వివరించారు.వరి సాగులో డ్రమ్ సీడర్ అనేది నారు పెంచడం, నారు తీయడం, నాట్లు వేయడం వంటి దశలు లేకుండానే మొలకెత్తిన విత్తనాలను నేరుగా పొలంలో వరుసలుగా విత్తేందుకు ఉపయోగించే ఆధునిక వ్యవసాయ పరికరమని తెలిపారు. ఈ పద్ధతిలో ఎకరానికి 12 నుంచి 16 కిలోల వరకు విత్తనాలు సరిపోతాయని చెప్పారు.వరి విత్తనాలను రెండు రోజుల పాటు నానబెట్టి, మొలక వచ్చిన తరువాత డ్రమ్ సీడర్‌లో నింపి పొలంలో విత్తుతారని వివరించారు. ఈ విధానంలో కూలీల అవసరం గణనీయంగా తగ్గి, ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. అలాగే మొక్కల మధ్య, వరుసల మధ్య సరైన దూరం ఉండటంతో గాలి, వెలుతురు సమృద్ధిగా అందుకుని పంట ఆరోగ్యంగా పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. సమయం ఆదా కావడంతో పాటు సాగు వ్యయం తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్ అలీతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పాఠశాల సిబ్బందిని అభినందించిన కలెక్టర్



నంగునూరు, జూన్ 25(తెలంగాణ పత్రిక):

జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికైన నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బందిని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి, జిల్లా విద్యాధికారి వరిగంటి శాస్త్రి అభినందించారు. నంగునూరు మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా విద్యాధికారి వరిగంటి శాస్త్రిని కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జిల్లా విద్యాధికారి వరిగంటి శాస్త్రి మాట్లాడుతూ నంగునూరు ఉన్నత పాఠశాల జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామస్వామి, ఉపాధ్యాయులు గిరి తిరుపతి, గజభీంకార్ కన్యాలాల్, అంబిక, రాజు, వంశీకృష్ణ, కొత్తపల్లి రవి, వై. రాంగోపాల్ రెడ్డి, మండల గణేశ్, ఏల రాజిరెడ్డి, నగేశ్, గందె రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నేవీ ఉద్యోగికి ఘన సన్మానం



ముధోల్:25జూన్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని ముక్తా దేవి గల్లీకి చెందిన కారగిరి సాయి కుమార్ ఇటీవల నేవీ లో ఉద్యోగాన్ని సాధించాడు. గురువారం గ్రామ పెద్దలు, యువకులు సాయికుమార్ ను ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. యువకుడు సాయికుమార్ భారత నౌకాదళంలో ఉద్యోగం సాధించడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. యువత సాయి కుమార్ ను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కష్టపడి, క్రమశిక్షతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాలూక సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేష్, వీడీసీ అధ్యక్షులు పెద్దోళ్ల విట్టల్, ఉపాధ్యక్షులు నాగేష్ క్యాషియర్ వెంకటేష్, సహాయ కార్యదర్శి దశరథ్, సభ్యులు పోతన్న, మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్, ఉత్సవ కమిటీ క్యాషియర్ రోళ్ళ బాలాజీ, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, అడ్వకేట్ సోమేశ్ పటేల్, మున్నూరు కాపు సంఘ సభ్యులు లవన్, ప్రకాష్, గోసుల రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుగుడిసె, నిజాంసాగర్ మార్గంలో వాహన తనిఖీలు



జుక్కల్ ఆర్‌సి / తెలంగాణ పత్రిక జూన్ 25

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో బొగ్గుగుడిసె, నిజాంసాగర్ రోడ్డుపై ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. మొత్తం 120 వాహనాలను తనిఖీ చేయగా, హెల్మెట్ లేకపోవడం, త్రిబుల్ రైడింగ్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, లైసెన్స్ లేకపోవడం తదితర ఉల్లంఘనలపై 20 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలని ఎస్ఐ సూచించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంద్రేటి సూర్యనారాయణ నియామకం

చర్ల: జూన్ 25 తెలంగాణ పత్రిక



చర్ల మండలానికి చెందిన గంద్రేటి సూర్యనారాయణను నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం అనేక సేవలు అందిస్తున్నానని తెలిపారు. ఇకముందు కూడా నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. గంద్రేటి సూర్యనారాయణ నియామకం పట్ల పలువురు నాయకులు, సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. కురిమల శంకర్, కడియాల సత్యనారాయణ, దడిగెల మల్లేష్, ఉబ్బనపల్లి కాశయ్య, అరసవెల్లి సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ పత్రిక



## ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారం నింపాలి పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో ఇవ్వాలి

-బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక

ఓటర్ జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా నింపి, ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో పాటు బూత్ లెవెల్ అధికారులకు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై జిల్లాలోని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బూత్ లెవెల్ అధికారులతో గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియ అత్యంత ముఖ్యమైనదని తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ఇంటింటికీ వెళ్లి ఓటర్ జాబితాలో ఉన్న వారందరికీ ఎన్యూమరేషన్ ఫారాలను అందించాలని ఆదేశించారు.ఓటర్లు ఫారాలు నింపడంలో అవసరమైన సహాయం అందించాలని బీఎల్ఓలకు సూచించారు. ప్రతి ఓటర్ తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఫారాలు, ఫొటోలను వచ్చే నెల జూలై 24వ తేదీలోగా బీఎల్ఓలకు అందించాలని సూచించారు.ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. బీఎల్ఓలు తమకు అందించిన సామగ్రి, గుర్తింపు కార్డులతో తమ పరిధిలోని ఇళ్లకు వెళ్లి బీఎల్ఏల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్‌గా తప్పెట శంకర్

-వైస్ చైర్మన్‌గా కాటం కిషన్



నంగునూరు, జూన్ 25(తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా చైర్మన్ గా నంగునూరు మండలం బద్దిపడగకు చెందిన తప్పెట శంకర్, వైస్ చైర్మన్ గా రాజగోపాలపేటకు చెందిన కాటం కిషన్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ఎస్సీ సెల్ గ్రామ స్థాయి నుంచి చురుగ్గా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. సామాజిక న్యాయం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎస్సీ సెల్ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్, వైస్ చైర్మన్లుగా నియమితులైన తప్పెట శంకర్, కాటం కిషన్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు కృషి చేసిన జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంత రావు, గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కొమ్ము విజయ్, పట్టణ కౌన్సిలర్లు సాకి ఆనంద్, ఆలకుంట మహేందర్, నంగునూరు, చిన్నకోడూరు మండలాల ఏఎంసీ చైర్మన్లు దేవులపల్లి యాదగిరి , మీసం మహేందర్ యాదవ్ తదితర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సిద్దిపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ నియామకాల పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. తప్పెట శంకర్, కాటం కిషన్ లను అభినందించారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టబద్ధంగా చర్యలు

## జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్



జగిత్యాల జూన్ 25 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశము ఐడిఓసి లో, జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. సుజాత మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఆసుపత్రి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని, ప్రజలను భ్రమలకు గురిచేసే, అసంబంధ, ప్రకటనలు చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి ఆసుపత్రులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ మాట్లాడుతూ, హాస్పిటల్ లలో కేవలం రిజిస్ట్రేషన్ చేసుకున్న వైద్యులు,సిబ్బంది మాత్రమే చికిత్స, సేవలు అందించవలెనని, రిజిస్ట్రేషన్ లేని వారితో సేవలు అందించడం చట్ట విరుద్ధం, నిబంధనల అతిక్రమణగా పరిగణించబడును అట్టి వారిపై,ఆ సంస్థలపై చర్యలు తీసుకోబడును అని తెలిపారు.ఎవరైనా వైద్యులు లేదా సిబ్బంది మారినచో,వెంటనే ఆ సంస్థ అట్టి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలపడంతో పాటుగా,వారి స్థానంలో నియమించే సిబ్బంది తప్పనిసరీ గా రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మాత్రమే సేవలకు అనుమతించవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు శాఖ నుండి ఎస్.శ్రీకాంత్,ఎస్సై, ఐఎంఏ జగిత్యాల శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ జి. హేమంత్, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఏం జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓటర్లు ఉన్న ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వాలి





-ఫారాలు నింపడంలో బూత్ లెవెల్ అధికారులు సహకరించాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక

ఓటర్లు ఉన్న ప్రతి ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఎస్ఐఆర్ లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 71 వ పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవల్ అధికారి ఎన్యూమరేషన్ ఫారాలు గురువారం పంపిణీ చేస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న పలువురితో మాట్లాడారు. ఎన్యూమరేషన్ ఫారంలో అన్ని వివరాలు నింపాలని, ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో బీఎల్ఓలకు ఇవ్వాలని సూచించారు. ఈ నెల 30 వ తేదీ వరకు తమ పరిధిలో ఓటర్ జాబితాలో ఉన్న వారందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని ఆదేశించారు. జూలై 24వ తేదీలోగా తీసుకోవాలని సూచించారు. ఓటర్లు ఫారాలు నింపడంలో సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ సుజాత తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ హోదాతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం

## సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి

- స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆగిపోయి పేద విద్యార్థులు ఇబ్బందులు.

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 25.

గ్రామపంచాయతీగా ఉన్న మణుగూరును మున్సిపాలిటీగా మార్చిన తరువాత స్థానిక పేద, నిరుద్యోగ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల మంజూరు నిలిచిపోయిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మణుగూరు మున్సిపాలిటీ హోదాపై కోర్టులో W.P. No. 12568/2005, 14613/2005 తదితర కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు మణుగూరును మున్సిపాలిటీగానే పరిగణిస్తూ ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారు. దీంతో మున్సిపల్ నిబంధనల ప్రకారం కుటుంబ వార్షిక ఆదాయాన్ని రూ.1.50 లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు నమోదు చేస్తున్నారు.అయితే, ఈ-పాస్ పోర్టల్‌లో మణుగూరు ఇప్పటికీ గ్రామీణ ప్రాంతంగానే నమోదై ఉంది. గ్రామీణ ప్రాంతాలకు వర్తించే నిబంధనల ప్రకారం కుటుంబ ఆదాయం రూ.1 లక్షలోపు ఉంటేనే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉంటుంది. రెవెన్యూ శాఖ జారీ చేస్తున్న ఆదాయ ధృవీకరణ పత్రాల్లో ఆదాయం రూ.1 లక్షకు మించి నమోదవుతుండటంతో వేలాది మంది విద్యార్థుల దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి.దఈ సమస్యపై స్పందించిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి డిప్యూటీ తహసీల్దార్ కారం. రామారావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేసి స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సమస్యను



తక్షణమే పరిష్కరించకపోతే పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్య కలగానే మిగిలిపోతుందని, ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో భూమి పూజ



ముధోల్:25జూన్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో బాలికల వసతి గృహానికి గురువారం భూమి పూజను చేశారు. ముందుగా వేద పండితులు శివ చరణ్ ఆధ్వర్యంలో స్థలదాత సి బి ఆర్ ప్రసాద్ చేతుల మీదుగా భూమి పూజ ను చేపట్టారు. ఈ సందర్భంగా సిబిఆర్ స్పోర్ట్స్ అకాడమీ అండ్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు, విశ్రాంత సైనికులు చలసాని బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలికల వసతి గృహానికి వచ్చే విద్య సంవత్సరం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్టులో కొంతమంది విద్యార్థిని ఎంపిక చేసే ఐఏఎస్, ఐపీఎస్ తోపాటు మరిన్ని ఉన్నత ఉద్యోగుల కోసం అగ్నిపత్ లో చేరేందుకు బాలికలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహాల్లో ఉచిత భోజనంతో పాటు శిక్షణ ఇప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ్ రావుల సూర్య నారాయణ, ప్రాంత పూర్వ విద్యార్థి పరిషత్ సహా సంయోజక్ సి.రాజారెడ్డి,విభాగ్ కార్యదర్శి సరుకొండ దామోదర్, విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కలిమహంతి వేణుమాధవ్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, పాఠశాల ప్రధానా చార్యులు సారథి రాజు, పాఠశాల సమితి ప్రబంధకారిణి సభ్యులు,,ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ జి. ఎంజేలా ఆల్ఫ్రెడ్




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. ఎంజేలా ఆల్ఫ్రెడ్ అంబేద్కర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహిస్తున్న గర్భిణీ స్త్రీల వైద్య పరీక్షల క్లినిక్ (ఆంటీనాటల్ క్లినిక్) ను పరిశీలించారు.గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలు, రక్తపోటు, హీమోగ్లోబిన్, బరువు, గర్భస్థ శిశువు ఎదుగుదల తదితర పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. అలాగే ఆంటీనాటల్ రిజిస్టర్లు, గర్భిణీల నమోదు వివరాలు, హైరిస్క్ గర్భిణీల పర్యవేక్షణ రికార్డులు, మందుల పంపిణీ వివరాలను పరిశీలించారు.రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, వైద్య సేవల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సిబ్బందికి డీఎంహెచ్ఓ సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. ఎంజేలా ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతి గర్భిణీకి నాణ్యమైన ప్రసూతి పూర్వ వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు.రక్తహీనత, అధిక రక్తపోటు, గర్భధారణ మధుమేహం వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు, చికిత్స అందించాలని ఆదేశించారు. తల్లి ఆరోగ్యం సురక్షితంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తాడని, తల్లి-శిశు మరణాలను తగ్గించడంలో ప్రసూతి పూర్వ పరీక్షలు కీలకమని పేర్కొన్నారు. ప్రతి గర్భిణీ నిర్దేశిత సమయంలో వైద్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని, హైరిస్క్ గర్భిణీలను ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి అవసరమైతే ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించాలని సూచించారు.గర్భిణీలకు ఐరన్, కాల్షియం మాత్రలు, టీకాలు, పోషకాహారం, ప్రసూతి అనంతర సంరక్షణపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి ఒక్కరికీ స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖ, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 28 నుంచి 30 వరకు పల్స్ పోలియో కార్యక్రమం




-0 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి
-నులిపురుగుల మాత్రల పంపిణీ, సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక

జిల్లాలో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పల్స్ పోలియో, నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై వైద్య ఆరోగ్య శాఖ, వివిధ శాఖల అధికారులతో గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 0 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలు 41,147 మంది ఉన్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 393 పోలియో టీకా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 38 మంది సూపర్‌వైజర్లను నియమించామని, 15 మొబైల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.అన్ని మండలాల్లో ఎంపీడీఓలు, వైద్యాధికారులతో కలిసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, పరిధిలోని 0 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంపై పాఠశాలల్లో ప్రార్థన సమయంలో, నోటీసు బోర్డుల ద్వారా, మహిళా సంఘాల సమావేశాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న పిల్లలందరికీ పోలియో టీకా అందేలా చూడాలని, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల పరిధిలో విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. నులిపురుగుల నివారణ మాత్రలు పకడ్బందీగా పంపిణీ చేయాలి. జిల్లాలో 1 నుంచి 19 ఏళ్లలోపు వయసు వారికి నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొత్తం 1,33,695 మందికి జూలై 13వ తేదీన మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. జూలై 20వ తేదీ వరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ మాత్రలు అందేలా పకడ్బందీ ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే నిర్వహించాలి. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేగా పాటించాలని కలెక్టర్ తెలిపారు.డెంగ్యూ వ్యాధిని వ్యాప్తి చేసే దోమలు నిల్వ ఉన్న మంచి నీటిలో పెరుగుతాయని, అందువల్ల ఇళ్లలో, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. పాత టైర్లు, కూలర్లు, ఇతర నీరు నిలిచే వస్తువులను తొలగించాలని తెలిపారు.ఫాగింగ్ యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి క్రమం తప్పకుండా ఫాగింగ్ చేపట్టాలని, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో పారిశుధ్య పనులు చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, వైద్యులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నంగునూరు ఉన్నత పాఠశాలకు జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారం





నంగునూరు, జూన్ 25(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారాన్ని ఎంపికైంది. పారిశుధ్యం, వ్యర్థ జలాల నిర్వహణ, నీటి సంరక్షణ, ఎనర్జీ సామర్థ్యం, పాఠశాల పచ్చదనం తదితర అంశాలలో జాతీయస్థాయి పరిశీలనా బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రేటింగ్ ఇచ్చాయి. స్వచ్ఛ విద్యాలయ రేటింగులో 92.8 స్కోర్ సాధించి జాతీయస్థాయిలో 31 వ ర్యాంకు సాధించింది. రాష్ట్రం నుంచి పది పాఠశాలలను జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక చేయగా వీటిలో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థానం పొందడం విశేషం. ఉమ్మడి మెదక్ జిల్లా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒక్కటి మాత్రమే ఎంపికవడం గమనార్హం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి తమ పాఠశాల ఎంపిక కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## వేములవాడకు తీన్మార్ మల్లన్న అక్రమ వసూళ్లపై పోరాటానికి సిద్ధం

-భక్తులపై అదనపు ఆర్థిక భారం లేకుండా చర్యలు తీసుకోవాలి: దండు వినోద్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక



వేములవాడ ఆలయానికి వచ్చే భక్తుల నుంచి జరుగుతున్న అక్రమ వసూళ్లను అరికట్టడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న త్వరలో వేములవాడకు రానున్నారని ఆ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ తెలిపారు.ఈ సందర్భంగా అక్రమ వసూళ్లపై పోరాటాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆలయాలకు వచ్చే భక్తుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని ఎలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడినా సహించబోమని స్పష్టం చేశారు.భక్తులకు ఎలాంటి అదనపు ఆర్థిక భారం లేకుండా దర్శనం, సేవలు అందేలా ప్రభుత్వం, దేవాదాయ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని దండు వినోద్ డిమాండ్ చేశారు.వేములవాడలో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తుల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, అవసరమైతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

## పూర్వ విద్యార్థి నేవీలో ఉద్యోగం సాధించడం గర్వ కారణం



ముధోల్:25జూన్(తెలంగాణ పత్రిక)

శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి కారగిరి సాయికుమార్ ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించడం ఎంతో గర్వకారణమని పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు అన్నారు. గురువారం మండల కేంద్రమైన శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సాయికుమార్ కు సిబిఆర్ ప్రసాద్ చేతులమీదుగా ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారని గుర్తుకు చేశారు. పూర్వ విద్యార్థి నేవీలో ఉద్యోగం సాధించడం పట్ల పాఠశాల యజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర ప్రశిక్షణ ప్రముక్ రావుల సూర్యనారాయణ, పూర్వ విద్యార్థి పరిషత్ సహా సంయోజక్ రాజారెడ్డి,విభాగ్ కార్యదర్శి సరికొండ దామోదర్, విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కలిమహంతి వేణుమాధవ్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ తోపాటు సమితి ప్రబంధకారిణి సభ్యులు, పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాల వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు

ఓదెల జూన్ 25 తెలంగాణ పత్రిక



ఓదెల మండలంలోని పోత్కపల్లి రైతు వేదిక కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో విత్తన మేళా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎరువులు విత్తనాలు ఏర్పాటు చేసి అవసరమైన విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ప్రదర్శించారు.ఈ మేళాలో 7 రకాల వరి విత్తనాలు, రైతులకు అందించారు అదేవిధంగా, నానో యూరియా, నానో డి ఏ పి అందుబాటులో పెట్టారు.రైతులకు విత్తనాల ఎంపిక, నూతన సాంకేతిక పద్ధతులు, నానో ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్న పరిస్థితుల్లో తక్కువ నీటి లభ్యతతో పంటను సాగు చేయడం అనుకూలమని తెలిపారు. నీటి పొదుపు పద్ధతులతో పంట సాగు చేపట్టి మంచి దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. ఆసక్తి గల రైతులు సమీపంలోని రైతు వేదికలను సందర్శించి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని కోరారు. నాణ్యమైన విత్తనాల వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ తో పాటు ఏఈవోలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకానీ కి దరఖాస్తు చేసుకోగలరు

ఓదెల జూన్ 25దతెలంగాణ పత్రిక



ఇటీవల కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకొని కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు వానకాలం 2026 పంటల సాగు కు పెట్టుబడి సహాయం " రైతు భరోసా" పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ మండలం లో కొత్తగా 117 పట్టా పాస్ పుస్తకాలు వచ్చాయని. రైతులు ఆ గ్రామ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

-కావలసిన పత్రాలు:

1) కొత్త పాస్ బుక్ లేదా డిజిటల్ సంతకం అయిన భూ భారతి ఆన్లైన్ కాపీ నకలు
2) బ్యాంకు పాస్ పుస్తకం
3) ఆధార్ కార్డు
4) దరఖాస్తు ఫారం

అన్ని జిరాక్స్ తీసుకొచ్చి సంబంధిత వ్యవసాయ అధికారికి అందజేయాలని అదేవిధంగా గతం లో రైతు భరోసా పథకం లబ్ది పొందే వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఏమైనా బ్యాంకు ఖాతాలు మార్చుకోవాలి అనుకునే వారు ఏఈఓ లను సంప్రదించాలని కోరారు రైతులు తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఫీజు బకాయిలను విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

-కోర్సులు పూర్తి అయిన విద్యార్థులకు తప్పని తిప్పలు
-టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు

కామారెడ్డి , జూన్25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ఫీజు బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక,ఫీజులు చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు మరొకవైపు కళాశాలల యాజమాన్యాలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్నప్పటికీ విద్యార్థులకు న్యాయం చేయలేక పోతున్నారని వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయలను విడుదల చేసి విద్యార్థుల ఉన్నత విద్యకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలనే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని ప్రజా పాలన పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు వేలాది మంది విద్యార్థులు ఫీజు బకాయిలు రాక వాటిని సొంతగా చెల్లించలేక ఉన్నత విద్యను ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని దానిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు.

## కామారెడ్డిలో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

కామారెడ్డి ,జూన్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.వి. గిరి తో కలిసి గురువారం పట్టణంలోని కిసాన్ అగ్రి మార్ట్ ఎరువుల దుకాణాన్ని, గోదాం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి, మిగిలిన స్టాక్ వివరాలను వెంటనే సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని డీలర్‌కు ఆదేశించారు.ఎరువుల విక్రయాలు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.అనంతరం అక్కడ ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి యూరియా లభ్యత, బుకింగ్ యాప్ వినియోగంపై ఆరా తీశారు. యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవడం వల్ల పారదర్శకత పెరుగుతుందని, రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. ఎరువుల నిల్వలు,సరఫరా, విక్రయాల పై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం






-యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి:
డీఎస్పీ కె. నాగేంద్ర చారి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్లలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పహచాన్" కార్యక్రమం మరియు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్. ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ కె. నాగేంద్ర చారి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలను ఆయన వివరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, వ్యసనాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి విద్యార్థి బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాల వ్యతిరేకంగా అవగాహన రాయబారిగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల ఇన్‌ఛార్జ్ అధికారి (ఓఐఎస్ఏ), ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, టీచింగ్ అసోసియేట్లు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు ముఖ్య అతిథులు, పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి ఆర్ బి ఎస్ కే వైద్యులు





-సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. తుకారం రాథోడ్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 25

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్ బి ఎస్ కే) కింద పనిచేస్తున్న వైద్యులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు మరియు ఇతర సిబ్బందితో జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. తుకారం రాథోడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రభుత్వ ఆధీన పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలను ప్రణాళిక ప్రకారం నిర్వహించి, పిల్లల్లో జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, పోషకాహార లోపాలు, ఎదుగుదల అభివృద్ధి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. గుర్తించిన కేసులను జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డి ఈ ఐ సి)కు సకాలంలో రిఫర్ చేసి, ఫాలోఅప్‌ను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డా. తుకారం రాథోడ్ సూచించారు. జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఆర్ బి ఎస్ కే బృందాలు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎవరూ మిగిలిపోకుండా ఇంటింటి సర్వేలు నిర్వహించి, వలస కుటుంబాలు, ఇటుక బట్టీలు, గిరిజన ప్రాంతాలు చేరుకోవడం కష్టమైన ప్రాంతాల్లోని పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. అలాగే ఫీల్డ్ విజిట్లు, డేటా నమోదు, నివేదికల సమర్పణ, పెండింగ్ కేసుల పరిష్కారం, రిఫరల్ సేవలు బృందాల పనితీరుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించి, జిల్లాలో బాలల ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డా.ప్రతాప్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగభూషణం సి హెచ్ ఓ ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్లు, వైద్యులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా లో సింగరేణి ఎగ్జిక్యూటివ్ అధికారుల భారీ నిరసన కార్యక్రమాలు






భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 25

బొగ్గు గనుల అధికారుల సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి జీఎం కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డులు చేతబట్టి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.అధికారుల శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలి. అధికారుల గౌరవం కాపాడాలని, సింగరేణి భవిష్యత్తును బలోపేతం చేయాలని నినాదాలు చేశారు. సింగరేణిలో కోల్ ఇండియా తరహాలోనే పే అప్ గ్రేడేషన్ చేయాలని, 2017 వేతన సవరణ నష్టాన్ని సరిచేస్తూ పే అప్ గ్రేడేషన్ తోపాటు తమ వేతనాల్లో భాగమైన 2022,2023 పర్ఫామెన్స్ రిలేటెడ్ పే (పిఆర్పిని) పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పారదర్శకంగా, పదోన్నతులు బదిలీలు పోస్టింగ్ ల పాలసీని అమలు చేయాలన్నారు. సింగరేణి భవిష్యత్తు కోసం ఎంతగానో కృషి చేస్తున్న తమ పట్ల ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు తమ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సింగరేణి భవిష్యత్తుపై బొగ్గు బ్లాక్ లను కేటాయించాలని డిమాండ్ చేసారు.

## పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ వత్రిక) జూన్ 25

పల్స్ పోలియోపై గురువారం శంకరంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారిని డాక్టర్ సాయి సింధూ డాక్టర్ హృదయ్ సూపర్వైజర్ బుజ్జి అంగన్వాడి ఏఎన్ఎంలకు ఆశ వర్కర్లుకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ సింధు మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో పిల్లలను పోలియో వ్యాధి పట్ల కలిగే ఆంగ వైకల్యం బారి నుండి కాపాడడానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతగానో దోహ దదుతుందని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు గల పిల్లలందరికీ పో లియో చుక్కలు వేయించాలని తెలిపారు ఈనెల 28న బూత్ లెవెల్ యాక్టివిటీ ఉంటుందని మిగిలిపోయిన చిన్నారులకు 29 30 తేదీలలో ఇంటింటి సర్వే ద్వారా పోలియో చుక్కలు వేయాలని చెప్పారు ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి



విజయవంతం చేయాలని కోరారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

-జిల్లా ఎస్పీరాజేష్ చంద్ర

కామారెడ్డి ,జూన్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం కామారెడ్డి జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా పరిపాలన, పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో అధికారులు, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొని మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు మూలస్తంభమని, మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ అభివృద్ధిని కూడా దెబ్బతీస్తుందని తెలిపారు. విద్యార్థులు, యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు నిరంతర నిఘా కొనసాగుతోందని చెప్పారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసు శాఖకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజ సహకారంతోనే మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా కామారెడ్డిని తీర్చిదిద్దగలమని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, వాటి నిర్మూలనకు కృషి చేయాలని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.వి. గిరి, జిల్లా సంక్షేమ అధికారి కుమారి ఐ. ప్రసన్న, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు, పోలీసు అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.




## విలాసాగర్ పాఠశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక

మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో విలాసాగర్ గ్రామంలోని పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ తరఫున బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. విద్యార్థులు చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావాలు, ఇతర ప్రలోభాలకు దూరంగా ఉంటూ తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు నేరప్రవృత్తులు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు.ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలను గమనించినట్లయితే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలి

-కామారెడ్డిడీఎంహెచ్ఓ డా. జె. వెంకటి

కామారెడ్డి ,జూన్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. జె. వెంకటి గురువారం ఐడీఓసీ సమావేశ మందిరం, కామారెడ్డిలో జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు , ఆరోగ్య విద్యాధికారులు హెల్త్ సూపర్వైజర్లు , జిల్లా కార్యక్రమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం , జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం , జాతీయ వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కార్యక్రమం , సార్వత్రిక టీకాల కార్యక్రమం , మాతా–శిశు ఆరోగ్య సేవలు , కుటుంబ నియంత్రణ కార్యక్రమం, జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం , జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం , జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం అనీమియా ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యఆరోగ్య మరియు వెల్‌నెస్ కేంద్రాల సేవలు, ఐ డి ఎస్ పి, తదితర కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.డీఎంహెచ్ఓ డా. జె. వెంకటి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆరోగ్య సంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్షయ, కుష్ఠ వ్యాధుల కేసులను ముందస్తుగా గుర్తించి పూర్తి స్థాయిలో చికిత్స అందించడంతో పాటు, అధిక రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, అతిసార వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు, దోమల నివారణ చర్యలు మరియు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సూచించారు. అలాగే జిల్లాలోని గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంతో పాటు పూర్తి స్థాయి టీకా కవరేజీ 100% సాధించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కుటుంబ నియంత్రణ సేవలు, కిశోర బాలబాలికల ఆరోగ్య కార్యక్రమాలు , పాఠశాల ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆరోగ్య మరియు వెల్‌నెస్ కేంద్రాల ద్వారా అందిస్తున్న సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, అవసరమైన మందులు, నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆరోగ్య శాఖకు సంబంధించిన అన్ని ఆన్‌లైన్ పోర్టల్స్, రిజిస్టర్లు మరియు నివేదికలను సకాలంలో నవీకరించాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్న డీఎంహెచ్ఓ, జిల్లాలో ఆరోగ్య సూచికలను మెరుగుపరచేందుకు సమన్వయంతో పనిచేసి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో కామారెడ్డి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యక్రమ అధికారులు రోహిత్ కుమార్, ప్రదీప్ కుమార్, వెంకట్ స్వామి,మహేందర్ రెడ్డి,గాలమ్మా వేణు గోపాల్, చలపతి, పద్మజ, జానాబాయ్, వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య విస్తరణాధి కారులు, హెల్త్ సూపర్వైజర్లు , ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## దమ్మపేటలో రేపు బూత్ కమిటీ సమావేశం -- డివైడర్‌పై మొక్కల నాటే కార్యక్రమం

తెలంగాణ పత్రిక దమ్మపేట, జూన్ 25

దమ్మపేట గ్రామంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద రేపు ఉదయం 8 గంటలకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించబడుతుంది.ఈ సమావేశానికి బూత్ కమిటీ సభ్యులు, బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. పార్టీ బలోపేతం, సంస్థాగత అంశాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించనున్నారు.అనంతరం దమ్మపేట గ్రామంలోని డివైడర్‌పై మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సోషల్ మీడియా ప్రతినిధులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




## పోతంగల్ లో ఎస్ఐఆర్ ("సార్") కార్యక్రమం ప్రారంభం

-తహసిల్దార్ చింతల సందీప్



పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 25.

పోతంగల్ మండలంలోని ఎస్ఐఆర్ ("సార్") ప్రక్రియ తహసిల్దార్ చింతల సందీప్ ప్రారంభించారు.మండల పరిధిలోని 14 గ్రామాలలో 29 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియను కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు బూత్ లెవెల్ సూపర్వైజర్లు బూత్ లెవెల్ ఏజెంట్ లు పాల్గొని, గ్రామాల వారీగా సర్వే ప్రక్రియను చేపడుతున్నారు. గ్రామాలలో ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందన్నారు. ఇంటింటికి తిరిగి యానిమేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పూర్తి పారదర్శకతతో ఈ ప్రక్రియను నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. సంబంధిత సిబ్బంది సమన్వయంతో పోతంగల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం చేస్తూ సర్వే చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చింతల సందీప్ బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## గజ్జగట్లపల్లి దామరచెరువు కట్టు కాలువ పరిశీలిస్తున్న డి డి ఈ ధర్మకుమార్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) 25

చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో ని దామర చరువును ఇరిగేషన్ డి ధర్మ కుమార్ గురువారం పరిశీలించారు నీళ్లు వచ్చే కట్టు కాలువ మత్తడి రిపేర్ ఉన్నందున ఇరిగేషన్ ఏ ఈ వాసుదేవ్, డి ఈ ధర్మకుమార్ పరిశీలించి మరమ్మతుకు మంజూరు కావలసిన నిధులను ప్రపోజల్ చేసి మంజూరు కు పంపినట్టు తెలిపారు. వీరి వెంట గజగట్లపల్లి గ్రామ సర్పంచ్ బండారు నాగభూషణం ఉన్నారు

## రేణుకా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవాలకు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి ఆహ్వానం

-ఆహ్వాన పత్రిక అందజేసిన గౌడ సంఘం నాయకులు




వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 25 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ 11వ వార్షికోత్సవ మహోత్సవాలు ఈ నెల 28, 29, 30 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. వార్షికోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆమెను కోరారు. రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కటాక్షంతో ప్రాంతం నిత్యం అభివృద్ధి చెందుతోందని సంఘం నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఉత్సవాలకు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కోదండ కృష్ణగౌడ్,నాలా చెరువు నరసింహగౌడ్, జగ్గా అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో రౌడీషీటర్ అరెస్ట్

-తల్వార్ స్వాధీనం

-కామారెడ్డి డి.ఎస్.పి మధుసూదన్




కామారెడ్డి, జూన్25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హత్యాయత్నం కేసులో రౌడీషీటర్ అబ్దుల్ సల్మాన్ ఖాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ వివరాలు వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. బాధితుడు మహమ్మద్ అర్షద్ ఇంటి ప్రహరీ వివాదానికి సంబంధించిన పాత కక్షల నేపథ్యంలో నిందితుడు ఈనెల 22న రాత్రి అర్షద్ ఇంటికి వెళ్లి ఆటో రిక్షా, విద్యుత్ మీటర్‌ను ధ్వంసం చేశాడు. అనంతరం అర్షద్, అతని భార్యపై రాయితో దాడి చేసి గాయపర్చాడు. తల్వార్‌తో బెదిరించి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు బతుకమ్మ కుంట వద్ద పారిపోతున్న నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరం అంగీకరించగా, నేరానికి ఉపయోగించిన తల్వార్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిపై కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్లోరౌడీషీటర్ నమోదై ఉందని తెలిపారు. గతంలో హత్యాయత్నంతో సహా 5 క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. జైలుకు వెళ్లిన చరిత్ర కూడా ఉందని డీఎస్పీ వెల్లడించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు అనుమానాస్పద వ్యక్తుల సమాచారం పోలీసులకు తెలపాలని డీఎస్పీ కోరారు. కేసును ఛేదించిన ఎస్‌హెచ్‌వో నరహరి, ఎస్సై సాయికృష్ణ, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారని తెలిపారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం.. "సర్" ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: పొలాస నరేందర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక



ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, అర్హులైన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఓటు పవిత్రమైన హక్కు అని, అది ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ప్రాణవాయువని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటర్లే అసలైన యజమానులని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ విజయవంతం కావడానికి, పారదర్శకతను కాపాడేందుకు బీసీ సంఘాలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి భాగస్వాములు కావాలని కోరారు.రాష్ట్రంలో నేటి నుంచి ప్రారంభమైన "సర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (BLO\T) జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. మరణించిన వారి పేర్ల తొలగింపు, రెండు చోట్ల నమోదైన ఓట్లలో ఒకదాని తొలగింపు, బోగస్ ఓట్ల గుర్తింపు, అర్హులైన వారి పేర్ల నమోదు, ఓటరు వివరాల్లో తప్పుల సవరణ, చిరునామా మార్పులు వంటి ప్రక్రియలు చేపడతారని వివరించారు.అర్హులైన ఓటరు ఓటు హక్కు కోల్పోతే భవిష్యత్‌లో తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బీసీ సంఘాలు కృషి చేయాలని సూచించారు. అదే సమయంలో బోగస్ ఓట్లను అరికట్టేందుకు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఓటు విలువను యువతకు తెలియజేసి, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బీసీ సంఘాలు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఓటర్లు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, నమోదు లేదా సవరణలకు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, బీఎల్ఓలు కోరిన సమాచారాన్ని అందించాలని సూచించారు. మార్పులు, చేర్పులు అవసరమైతే నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పొలాస నరేందర్ కోరారు.

## సి ఎస్ ఐ చర్చి ఆవరణలో కొత్తగా నిర్మించిన గదుల ప్రారంభోత్సవం

మంగపేట,జూన్25(తెలంగాణ పత్రిక)




ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట సి. యస్.ఐ.చర్చ్ ఆవరణలో కొత్తగా నిర్మించిన గధులను ప్రత్యేక ప్రార్థన చేసి రిబ్బన్ కత్తిరించి ప్రారం భించిన బిషప్,ఈ కార్య క్రమంలో ప్రింస్టన్ బెన్,డైరెక్టర్ రెవ,విన్సెంట్ మిషన్ ఇంచార్జి రెవ, శిబు, దేవాదాస్, తిమ్మంపేట చర్చి పాస్టర్ జి. అభిషేక్ ,సంఘ పెద్దలు బోడ రాంచంద్రం, నయోమి, మరియమ్మ ,మత్తయి , నగేష్, తదితరులు పాల్గొన్నారుతిమ్మంపేట ఆవరణలో రూమ్స్ ఇనగ్రేషన్ చేసిన బిషప్. ప్రింస్టన్ బెన్ డైరెక్టర్. రెవ.విన్సెంట్ మిషన్ ఇంచార్జి రెవ. శిబు దేవాదాస్ చర్చి పాస్టర్ జి. అభిషేక్ సంఘ పెద్దలు బి. రాంచంద్రు నయోమి మరియమ్మ మత్తయి , గోనె నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు

-కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన శేఖర్ రెడ్డి

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిది శేర్లింగం పల్లి నియోజకవర్గం జూన్ 25








శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, చందానగర్ బస్ స్టాప్ వద్ద కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పేదలకు, నిరుపేదలకు మరియు ప్రయాణికులకు ఆహారం పంపిణీ చేసి, సేవా భావాన్ని చాటారు. సమాజ సేవకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిచ్చే జగదీశ్వర్ గౌడ్ ఆశయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని. అనంతరం, జగదీశ్వర్ గౌడ్ కుమారుడు వైభవ్ కృష్ణ గౌడ్ చేతుల మీదుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జగదీశ్వర్ గౌడ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న విశేష సేవలను కొనియాడారు. అలాగే ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన కట్ల శేఖర్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగదీశ్వర్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గౌతమ్ మోడల్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

-భారతీయ విద్యార్థి సంఘం జిల్లా ఇన్చార్జి విఠల్ డిమాండ్

కామారెడ్డి ,జూన్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి పట్టణంలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న గౌతమ్ మోడల్ స్కూల్ గుర్తింపును రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారతీయ విద్యార్థి సంఘం జిల్లా ఇన్చార్జి విఠల్ డిమాండ్ చేశారు. గురువారం భారతీయ విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల ఫ్లెక్సీలు, కరపత్రాలను చింపివేసి దహనం చేశారు. ఈ సందర్భంగా విఠల్, ఆర్బాస్ ఖాన్ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండానే పాఠశాలను షిఫ్ట్ చేయడం, ప్రైమరీ విద్యార్థులకు రెండో అంతస్తులో తరగతులు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. లిఫ్ట్ వాడకంతో చిన్నారులకు ప్రమాదం పొంచి ఉందని, అధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠశాల ప్రాంగణంలోనే పుస్తకాలు విక్రయిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా మోడల్ పదాన్ని వాడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కార్పొరేట్ పాఠశాలకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఈవో మాత్రం పత్రిక ప్రకటనలకే పరిమితమయ్యారని విమర్శించారు. వెంటనే స్కూల్ గుర్తింపు రద్దుచేసి కేసులు నమోదు చేయకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరణ్ సింగ్, రాజకుమార్, అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

-ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 25.




నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. కోటగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు.కోటగిరి పి.ఎస్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ , అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని , సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. ఈ పోలీస్ స్టేషన్ సరిహద్దులో మహారాష్ట్ర ఉన్నందున వాహనాల రాకపోకలపై ఎల్లప్పుడూ నిర్విరామముగా నిఘ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ. అధికారులు మరియు సిబ్బంది 24X7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట బోధన్ ఎ.సి.పి పి. శ్రీనివాస్ , రుద్రూర్ సీఐ కృష్ణ , కోటగిరి ఎస్సై జి. శ్రీనివాస్ యాదవ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మండలంలోని సామర్లకోటలో బోర్‌వెల్‌కు శంకుస్థాపన

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 25.




పినపాక మండలం, అమరారం గ్రామపంచాయతీ పరిధిలోని సామర్లకోట గ్రామంలో గురువారం బోర్‌వెల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అమరారం సర్పంచ్ కొట్టెం శోభారాణి బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాద్రి డీసీసీ ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా బోర్‌వెల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోయం సరస్వతి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమరం లాలయ్య, పాయం భాస్కర్, మార్త మనోజ్, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్‌లో తన వివరాలను నమోదు చేసుకున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి, జూన్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని తన నివాసంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ గారు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తన ఓటరు వివరాలను నమోదు చేసుకున్నారు. ఇంచార్జ్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘం అధికార యంత్రాంగంపై ఉందన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా, అలాగే అనర్హమైన లేదా డూప్లికేట్ ఓట్లు జాబితాల్లో కొనసాగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, బీఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) , బీఎల్‌వోలు (బూత్ లెవల్ అధికారులు) పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు కావడానికి అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. అలాగే ఒక వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే అలాంటి డూప్లికేట్ నమోదులను గుర్తించి తొలగించే ప్రక్రియకు సహకరించాలని అన్నారు. అదే సమయంలో నిజమైన ఓటర్ల పేర్లు తొలగించ బడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో ఓటరు జాబితాల నిర్వహణపై ప్రజాస్వామ్య వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం కలిగేలా అన్ని చర్యలు పారదర్శకంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు సమాన విలువ కలిగి ఉంటుందని, ఓటు హక్కును కాపాడటం ప్రతి రాజకీయ పార్టీతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలు, వార్డులు, బూత్‌ల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఓటరు జాబితాలను పరిశీలించాలి. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చూడాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ప్రతి ఓటు రక్షించబడాలి. అదే సమయంలో డూప్లికేట్ మరియు అనర్హ ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చాలి అని షబ్బీర్ అలీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి





-వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఔట్ పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్, మందులు ఇచ్చే గది, ఇన్ పేషెంట్ వార్డు పరిశీలించి.. రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలని, గర్భిణులకు క్రమం తప్పకుండా అన్ని పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

## బాన్సువాడలో నాటు తుపాకుల తయారీ ముఠా 8 మంది అరెస్ట్






కామారెడ్డి , జూన్25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబాన్సువాడ కేంద్రంగా నాటు తుపాకులు తయారు చేస్తున్న ముఠా గుట్టును కామారెడ్డి పోలీసులు రట్టు చేశారు. తుపాకులు తయారు చేస్తున్న వ్యక్తితో పాటు అడవి జంతువుల అక్రమ వేటకు పాల్పడుతున్న మొత్తం 8 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు ఎస్పీ రాజేష్ చంద్ర పత్రికా విలేకరులకు వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి గాంధారి పీఎస్ పరిధిలోని మొండి సడక్ చౌరస్తా వద్ద గాంధారి ఎస్సై మహేందర్, సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బజాజ్, హెచ్‌ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిళ్లపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకుని విచారించగా అడవి జంతువుల వేట కోసం నాటు తుపాకులు కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్లు అంగీక రించారు. వారి వద్ద 2 నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. వారిచ్చిన సమాచారంతో ఎస్పీ ఆదేశాల మేరకు సదాశివనగర్ సీఐ, గాంధారి, తాడ్వాయి ఎస్ఐలు, సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దాడులు నిర్వహించారు. నిందితులు సలావత్ చందర్, ఆంగోత్ ధర్మ నాయక్ అలియాస్ ధర్మ, బాన్సువాడకు చెందిన అస్లాం దావున్‌లు నిజాంపేట్, బాన్సువాడ మండలాల్లోని చిన్నరాంపూర్, హాజీపూర్ గ్రామాల్లో ఒకొక్క తుపాకీని రూ.10వేలకు విక్రయిస్తున్నట్లు తేలిందన్నారు. గండివేట్ తండాకు చెందిన విస్లావత్ అరుణ్, విస్లావత్ గోపిచంద్, ఆంగోత్ లక్ష్మణ్, విస్లావత్ నాను, విస్లావత్ గణేశ్‌లు నిందితులుగా ఉన్నారని ఎస్పీ తెలిపారు.

## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

జూన్ 25 ఖమ్మం తెలంగాణ పత్రిక

ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు జూన్ 29న (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఖమ్మం న్యూ ఎరా హై స్కూల్ వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజ మానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ముక్తిద బాధ్యతల స్వీకరణ



కామారెడ్డి ,జూన్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పి.ముక్తిద నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు గురువారం ఆమె బాధ్యలు స్వీకరించారు.

-యాదాద్రి భువనగిరిలో పనిచేస్తూ బదిలీపై..

కామారెడ్డి-1 అదనపు జిల్లా న్యాయమూర్తిగా, పోక్సో ప్రత్యేక న్యాయస్థాన న్యాయమూర్తిగా, జిల్లా న్యాయ సేవా సంస్థ ఛైర్‌పర్సన్‌గానూ ఆమె పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఆమె యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా విధులు నిర్వహించి బదిలీపై కామారెడ్డి కి వచ్చారు. బాధ్యతల స్వీకరణకు ముందు ఆమె రామారెడ్డిలోని కాలభైరవ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రధాన జిల్లా న్యాయమూర్తికి న్యాయాధికారులు సూరా సుమలత, సుధాకర్, దీక్ష, ప్రధాన పరిపాలనా అధికారి రాంచందర్ రావు, ఉషారాణి, సిబ్బంది భుజంగరావు, వెంకట్ రెడ్డి, చంద్రసేన్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, కరుణ, మమతతో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ, ప్రభుత్వ న్యాయవాది శ్యాం గోపాల్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, జిల్లా న్యాయ వ్యవస్థ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

చందుర్తి, జూన్ 25,తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం గ్రామ దేవత పోచమ్మకు బోనమెత్తారు. గ్రామంలో ప్రతీ ఇంటి నుండి బోనం తయారుచేసుకొని మహిళలు ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. యువకుల కేరింతలు మధ్య బోనాలు, ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ కి యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

-పంట మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించాలి

-కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి, జోన్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి వ్యవసాయ శాఖ, నీటి పారుదల శాఖ అధికారులతో వేరు వేరుగా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ పంటలు విత్తే సమయం ఆసన్నం ఆయన సందర్భంగా ఖరీఫ్ సీజన్ కి యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలనీ, పంట మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించాలనీ, పంట మార్పిడి ద్వారా కలిగే లాభాలను రైతులకు వివరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని అధికారికంగా రైతులకు కలగాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. నీటి పారుదల శాఖ అధికారుల సమీక్షా సమావేశం లో జిల్లా కేంద్రం సహా గ్రామాల్లోని చెరువులు, కుంటలకు నీరు వచ్చే పోయే కాలువలు పూడిక తీయించి శుభ్రంగా ఉంచాలనీ, చెట్లు మొక్కలు లేకుండా చూడాలని అన్నారు. గత సంవత్సరం వరదల కారణంగా ఏర్పడిన బుంగలు, అలుగుల మరమ్మత్తులు చేయించాలనీ సూచించారు.

## ప్రత్యేక అధికారి నిర్వహించే సమావేశానికి సన్నద్ధంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాకు కేటాయించిన ప్రత్యేక అధికారి శైలజా రామయ్యర్ గారు నిర్వహించే సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు సమగ్ర నివేదికలు, సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించి, ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికపై ప్రత్యేక అధికారి నిర్వహించే అంశాలపై చర్చించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాలు, సంబంధిత శాఖలు సాధించిన ప్రగతి, తదితర అంశాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ, జెడ్పీ సీఈవో వెంకట మాధవ రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.బి. శ్రీనివాస చారి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, ఎస్సీ, బీసీ అభివృద్ధి అధికారులు రవీందర్ రెడ్డి, సౌజన్య, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్, సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర సర్కార్ సంచలన నిర్ణయం.. వ్యాక్సిన్లు, క్యాన్సర్ మందులపై క్యూఆర్ (QR) కోడ్ తప్పనిసరి!



–మొదటిపేజీ తరువాయి

భారతదేశ ఫార్మాస్యూటికల్ సరఫరా, నాణ్యత, భద్రత, సమగ్రతను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం గురువారం (జూన్ 25, 2026) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో నకిలీ, నాసిరకం మందుల చలామణీకి అడ్డుకట్ట వేసేందుకు వీలుగా.. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 'డ్రగ్స్ రూల్స్, 1945'కు కీలక సవరణలను నోటిఫై చేసింది. ఈ సరికొత్త సవరణల ద్వారా 'షెడ్యూల్ ౧2' పరిధిని విస్తరించడంతో పాటు, అత్యంత కీలకమైన అదనపు కేటగిరీల మందులను కూడా క్యూఆర్ కోడ్ ఆధారిత 'ట్రాక్ అండ్ ట్రేస్' ఫ్రేమ్‌వర్క్ పరిధిలోకి తీసుకువచ్చింది.భారతదేశ ఫార్మాస్యూటికల్ సరఫరా, నాణ్యత, భద్రత, సమగ్రతను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం గురువారం (జూన్ 25, 2026) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో నకిలీ, నాసిరకం మందుల చలామణీకి అడ్డుకట్ట వేసేందుకు వీలుగా.. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 'డ్రగ్స్ రూల్స్, 1945'కు కీలక సవరణలను నోటిఫై చేసింది. ఈ సరికొత్త సవరణల ద్వారా 'షెడ్యూల్ H2' పరిధిని విస్తరించడంతో పాటు, అత్యంత కీలకమైన అదనపు కేటగిరీల మందులను కూడా క్యూఆర్ కోడ్ ఆధారిత 'ట్రాక్ అండ్ ట్రేస్' ఫ్రేమ్‌వర్క్ పరిధిలోకి తీసుకువచ్చింది.కొత్త నిబంధనల ప్రకారం.. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ (NDPS) చట్టం–1985 పరిధిలోకి వచ్చే అన్ని రకాల వ్యాక్సిన్‌లు, యాంటీమైక్రోబియల్స్ (యాంటీబయాటిక్స్), నార్కోటిక్, సైకోట్రోపిక్ డ్రగ్స్, అలాగే అన్ని రకాల క్యాన్సర్ నిరోధక ఔషధాలను 'షెడ్యూల్ ౧2' కింద చేర్చారు. సవరణ ఫలితంగా, సదరు ఔషధాల తయారీదారులు తాము ఉత్పత్తి చేసే మందుల ప్రాథమిక ప్యాకేజింగ్ లేబుల్‌పై (ఉదాహరణకు బాటిల్ లేదా స్ట్రిప్), ఒకవేళ అక్కడ తగినంత స్థలం లేకపోతే ద్వితీయ ప్యాకేజింగ్ లేబుల్‌పై తప్పనిసరిగా బార్ కోడ్ లేదా క్విక్ రెస్పాన్స్ (QR) కోడ్‌ను ముద్రించాల్సి ఉంటుంది.ఈ విధానం ద్వారా ఔషధాల తయారీ నుండి రోగికి చేరే వరకు ప్రతి దశను డిజిటల్‌గా పర్యవేక్షించవచ్చు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ల ద్వారా స్కాన్ చేసినప్పుడు ఈ క్యూఆర్ కోడ్‌లో క్రింది కీలక సమాచారం లభిస్తుంది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కి వినతి పత్రం అందించిన బేరి రామచంద్ర యాదవ్

–బీసీల సమస్యలకు పరిష్కారం చూపాలి. బేరి రామచందర్ యాదవ్

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 25.



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి వినతి పత్రం అందించిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. హైదరాబాద్ తెలంగాణలోని బీసీ కులాల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. బీసీల డిమాండ్ల కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టింగ్ అభ్యర్థి మారబోయిన రవి కుమార్ యాదవ్ కి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ సమక్షంలో ఓబీసీ సమస్యల గురించి వినతి పత్రం సమర్పించిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ నాయకులు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగుండ్ల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మియాపూర్ ఓబీసీ మోర్చా సమావేశం మదినగూడ భూమి బ్యాంకెట్ హాల్లో నిర్వహించారు. ప్రభాకర్ యాదవ్ ఆహ్వానం మేరకు బీసీ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ లు బిసి సంక్షేమ పథకాలు, సమస్యల గురించి బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు కి అందరు కలిసి మెమొరాండం సమర్పించడం జరిగింది. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నందున 54 శాతం ఉన్న బీసీలకు న్యాయం చేయాలని పేద వర్గాలైన 132 బీసీ కులాలకు అన్ని విధాల సహాయ పడాలని విన్నవిస్తూ మెమొరాండం సమర్పించడం జరిగింది. బీసీ కులాల్లో ఎక్కువగా పేదలు ఉన్నందున విద్యా, వైద్యంలాంటి అధిక ఖర్చులు భరించలేని పక్షంలో ఉన్న పేదలకు కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత తీసుకొని విద్య కోసం ఎక్కువ బడ్జెట్ కేటాయించి కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదలు లక్షలు బిల్లు చెల్లించలేరని అన్ని ఆలోచనతో పేదలను ఆదుకోవాలని కోరడం జరిగింది. పేదలు బ్రతకడానికి ముద్ర లోన్లు సబ్సిడీ లోన్స్ మిగతా అన్ని సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అన్ని బీసీ కుల సంఘాలకు వర్తించే విధంగా వృత్తి ధర్మంగా 132 కులాలకు సహాయం చేయాలని ప్రత్యేకించి విన్నవించడం జరిగింది. బీసీ ముఖ్యమంత్రి బిజెపి డిక్లేర్ చేసిన సంక్షేమ పథకాలు ద్వారా ప్రజల్లోకి వెళ్లి అత్యధిక జనాభా కలిగిన బీసీలకు జీవన భృతి కలిగే విధంగా సహాయపడాలని ఉద్యోగాలు ప్రభుత్వం మొత్తం కల్పించకపోయినా .ఉపాధి మరియు స్వంత వ్యాపారాలు చేసుకోవడానికి బీసీలకు లోన్స్ తో ఆదుకోవాలని ముఖ్యంగా రైతుల్లో 50 శాతం కంటే ఎక్కువ ఉన్న బీసీలు చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. బ్యాంకు లోన్ ఇవ్వనందున ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు, రైతులకు సబ్సిడీ ఎరువులు సబ్సిడీ విత్తనాలు అవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతులకు సహాయపడాలని విన్నవించడం జరిగింది. స్వాతంత్రం వచ్చి సుదీర్ఘకాలం తరువాత కూడా ఆర్థిక అంతరాలు పెరిగిపోయినవి. ధనవంతులు కుబేరు లైతే పేదలు నిరుపేదలై కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామీణ వలసలు పట్టణాలకు పెరిగిపోయినవి అందుకని ఆర్థిక సామాజిక న్యాయం పేదలకు ముఖ్యంగా బీసీలకు జరగాలని కోరడం జరిగింది పేదరిక నిర్మూలన వాజ్పేయి ఇందిరా గాంధీ పిలుపుఇచ్చిన పేదరికం పోలేదు. ప్రజాస్వామ్యంలో చేతినిండా పని కడుపునిండా అన్నం ఉండాల్సిందే. గ్రామీణ ప్రాంతాల్లో రోజుగార్ యోజన గ్రామీణ సడక్ యోజన ఎన్ని యోజనాలు ఉన్నా కూడా పేదరికానికి తొలగించే.. విధంగా ప్రభుత్వాలు ఇంతవరకు ప్రయత్నం చేయలేదు సంక్షేమ ఫలాలు 132 కులాలకు సంచారజాతులైన కొన్ని బీసీ కులాలు అసలు వారు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి వాళ్లను కూడా గుర్తించి సహాయపడాలని బీసీ కులాల బిసి సంఘాల ప్రధాన కార్యదర్శులు అధ్యక్షులు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ విజ్ఞప్తితో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్ మేదరి సంఘం అధ్యక్షులు కొంటు ముకుందం బట్రాజు సంఘం అధ్యక్షులు రాజు విశ్వబ్రాహ్మణ సంఘం శేరిలింగంపల్లి శ్రీశైలం కురుమ, సాయి లు విశ్వకర్మ సంఘం హరికృష్ణ చారి ఐక్యవేదిక ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటగిరి మారుతి అధ్యక్షులు కృష్ణమోహన్ యువత అధ్యక్షులు కొంటూ సుమన్ ఆంజనేయులు గౌడ సంఘం రామకృష్ణ గౌడ్ మున్నూరు కాపు సంఘం బి కృష్ణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, ముత్యం ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, భారీ ఎత్తున బీసీ కుల సంఘాల నాయకులు అధ్యక్ష కార్యదర్శులు అందరూ కలిసి సంక్షేమ ఫలాలతో బీసీలను ఆదుకోవాలని విన్నవించారు.

## లంచం కేసులో చిక్కిన తహసీల్దార్..

–మొదటిపేజీ తరువాయి : లంచం కేసులో అరెస్టయి సస్పెన్షన్‌కు గురైన షామీర్‌పేట మాజీ తహసీల్దార్ టి. సుచరిత మెడకు మరో ఉచ్చు బిగుసుకుంది. ఆమెపై ఆదాయానికి మించిన ఆస్తుల (డీఏ) కేసును అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నమోదు చేసింది. లంచం తీసుకుంటూ పట్టుబడిన నెల రోజులకే ఈ కొత్త కేసు నమోదు కావడం గమనార్హం. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా షామీర్‌పేట మండలంలో తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, జాయింట్ సబ్–రిజిస్ట్రార్‌గా పనిచేసిన సుచరిత, ఆమె డ్రైవర్ వి. నగేష్‌ను మే 26, 2026న ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 30 ఎకరాల వ్యవసాయ భూమికి నాలా (చీూజ) మార్పిడి కోసం ఒక వ్యక్తి నుంచి ఎకరాకు లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ. 30 లక్షలు డిమాండ్ చేశారు. అందులో భాగంగా రూ. 2 లక్షలు ముడుపులు తీసుకుంటుండగా అధికారులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో అవినీతి ద్వారా అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై జూన్ 25న సుచరితపై ఏసీబీ అధికారులు అక్రమాస్తుల కేసు నమోదు చేశారు. ఆమె నివాసంతో పాటు ఇతర మూడు ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో భారీగా ఆస్తులు బయటపడ్డాయి. అధికారులు స్వాధీనం చేసుకున్న వాటిలో రూ. 12 లక్షల నగదు, రూ. 1.2 కోట్ల విలువైన బంగారం, వజ్రాభరణాలు ఉన్నాయి. వీటితో పాటు బ్యాంకు ఖాతాల్లో రూ. 38 లక్షలు, ఒక వోక్స్‌వ్యాగన్, ఒక హ్యుందాయ్ క్రెటా కార్లు, హైదరాబాద్‌లో మూడు ఫ్లాట్లు, కీసర, ఖానామెట్ గ్రామాల్లో రెండు ప్లాట్లు, సిద్దిపేట జిల్లా దమ్మరకుంట గ్రామంలో వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. ఈ ఆస్తుల మొత్తం విలువ సుమారు 5.05 కోట్ల రూపాయలుగా ఉంటుంది. లంచం కేసు తర్వాత సస్పెన్షన్‌కు గురైన సుచరితపై తాజాగా నమోదైన అక్రమాస్తుల కేసులో దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ అధికారులు తెలిపారు.

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 25, తెలంగాణ పత్రిక



పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా వేములవాడ అర్బన్ మండలం చింతల్టన గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143